Published from Kakinada

RNI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ప్రజాభూమి కావలెను ప్రజాభూమి

లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న
ప్రజాభూమి దినపత్రికకు
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రవరం,
కోనసీమ జిల్లాల బ్యూరో ఇంఛార్జ్ లు పెద్దాపురం ,తుని,
ప్రత్తిపాడు,అనపర్తి,కొవ్వూరు,గోపాలపురం,నిడదవోలు,
రాజానగరం,కొత్తపేట,,కొత్తపేట, పి గన్నవరం,
ముమ్మిడివరం,రాజోలు నియోజకవర్గాలకు
నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.

చీఫ్ ఎడిటర్
95021 16677

కాకినాడ KAKINADA

సంపుటి:01 | సంచిక:179 | గురువారం | జులై 31, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.179 | Thursday | 31 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# పవనన్నా...ఏమిటన్న ఇది..?!



## జనసేన నాయకులేనట...
## నాడు వైసీపీ పై మట్టెత్తి పోశారు...
## నేడు అదే మైనింగ్ మాఫియాను నడిపిస్తున్నారు..
## ఏమిటా మట్టి మాఫియా కథ





### పర్యావరణ ప్రేమికుడి పార్టీలోనే ఇలా ఎలా...?
### ప్రశ్నిస్తామన్నారు..తూట్లు పొడుస్తున్నారు గా...
### కోటా వినిత కేసే కలవర పెడుతుంటే..
### పేట జనసైనికులు చేస్తున్నాదేమిటీ...!
### తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం నెలబల్లి కేంద్రంగా రాత్రి పూట గ్రావెల్ తోలకం నడిపిస్తున్నది సూళ్లూరుపేట నియోజకవర్గం

ప్రజాభూమి ప్రతినిధి,నాయుడుపేట


ఆయనొక ప్రకృతి ప్రేమికుడు.పర్యావరణం అంటే పిచ్చి.సహజ సంపదంటే చాలా గౌరవం. అటవి సంపద గాని,ప్రకృతి అందాలను ఎవరైనా పాడు చేస్తానంటే ప్రశ్నించదానికి వెనుకాడని నేత. ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఏదయినా అది స్వపక్షమైన విపక్షమైన తప్పులు చేస్తే ప్రశ్నించే నాయకుడు ప్రజా నాయకుడు జనసేనాని పవన్ కళ్యాణ్. అందుకే పది సంవత్సరాలైన ప్రజల కోసమే పని చేశాడు... గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి వైసీపీ చేస్తున్న మైనింగ్ మాఫియా మై యుద్ధం మొదలు పెట్టి కూటమి కట్టి ఉపముఖ్య మంత్రి అయ్యాడు.కానీ నేడు రాష్ట్రంలో ఆయన కన్న కలలు కు అర్థం లేని విదంగా నేడు కొంత మంది జన సైనికులు తూట్లు పొడుస్తున్నారని చెప్ప క తప్పడం లేదు.గత వైసిపి ప్రభుత్వ అక్రమంగా నడుపుతున్న మైనింగ్ మాఫియాపై జనసేన అధినేత ప్రస్తుత ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ క్రమంలోనే తెలుగుదేశం పార్టీకి మద్దతు విష యంలో కూడా మైనింగ్ మాఫియాపై కఠినం గా వ్యవహరించాలి అని షరతు పెట్టినట్లు ఎన్నికల ముందు వార్తలు బయటకు వచ్చాయి. కాని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఆలోచనలు, ఆశయాలు తుంగలో తొక్కుతూ మైనింగ్ మాఫియను సూళ్లూరుపేట జనసేన నాయకులు, పేట జనసేన అధ్యక్షులు నడుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకు పేట పట్టణ అధ్యక్షులు అన్ని దగ్గర ఉండి చూస్తున్నట్లు సమాచారం. ఇలా చట్టవ్యతిరేక పనులను వ్యతిరేకిస్తూ అవినీతిని ప్రశ్నిస్తామని పుట్టిన జనసేన పార్టీ సిద్ధాంతాలు పక్కన పెట్టి సొంత లాభాలు కోసం అక్రమ దారిలో సంపాదించడానికి సూళ్లూరుపేట జనసేన నాయకుడు , జన సైనికులు అక్రమ మార్గంలో ప్రయాణిస్తూ ఉండటం సూళ్లూరుపేట నియోజకవర్గం పరిధిలో పవన్ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ కొసం పాటు పడుతున్న కొందరు జనసైనుకులకు మింగుడు పడటం లేదని సమాచారం. అందుకు అధినేతకు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలియజేయడానికి సిద్ధపడుతున్నట్టు వినికిడి. ఇప్పుడే శ్రీకాళహస్తిలో జనసేన ఇన్చార్జ్ హత్య కేసులో ఇరుక్కుని పార్టీ కి చెడ్డ పేరు తీసుకురావడంతో సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని జనసైనికుల వ్యవహారం ఇంకా పార్టీని భ్రష్టు పట్టించేలా ఉందని కొందరు జనసైనికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నట్టు సమాచారం.

మిగతా 2లో..



## NISAR' ప్రయోగం విజయవంతం-నింగిలోకి దూసుకెళ్లిన 'GSLV-F16' రాకెట్

ప్రజాభూమిప్రతినిధి,శ్రీహరికోట

భారత్, అమెరికా కలిసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'NISAR' ప్రయోగం విజయవంతంగా పూర్తయింది. సాయంత్రం 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (SDSC SHAR) నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. 2,392 కిలోల బరువున్న 'NISAR' శాటిలైట్‌ను మోసుకుని 'GSLV-F16' నింగిలోకి దూసుకువెళ్లింది. ఈ రాకెట్ 'NISAR' ఉపగ్రహాన్ని 98.40 వంపుతో 743 కిలోమీటర్ల సూర్య-సమకాలిక కక్ష్య(SSO)లోకి ప్రవేశపెట్టింది. సూర్య-సమకాలిక కక్ష్య(SSO) అంటే?: SSO అనేది దాదాపు ధ్రువ కక్ష్య.


మిగతా 2లో..



## కృష్ణా నది వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

- అధికారులందరినీ అప్రమత్తం చేశాం
- ప్రజలు ధైర్యంగా, జాగ్రత్తగా ఉండాలి
- వరదలపై వదంతులను నమ్మవద్దు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2



## భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన అమెరికా - ఆగస్టు 1 నుంచి అమల్లోకి

2

## ట్రంప్ మాటలు అబద్ధమని మోదీ చెప్పలేకపోతున్నారు : రాహుల్ గాంధీ





### రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రాంతాల వారీగా వివరించిన సీఎం
### ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ చంద్రబాబు ఆహ్వానం
### పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరి

# పెట్టుబడులతో రండి...అవకాశాలు అందుకోండి

### చిన పారిశ్రామిక వేత్తలు
### సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు

సింగపూర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు.

రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు.

రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు.

మిగతా 2లో..

# వసంతమా...నీవెన్ని సంతకాలు చేస్తావో కదా...





డివిజన్ డివిజన్ కో న్యాయమా...అన్యాయమా...!
అక్రమ నిర్మాణాలపై అంత అలుసేల ...
ప్లానింగ్ సెక్రటరీ ఇస్తున్న ప్లాన్ లేమిటీ...
ఆ వేసే ప్లాన్ కార్పొరేషన్ కోసమా ..కాసుల కోసమా..
కూటమి ప్రభుత్వం లో కూడా ఇన్ని కుట్రలా...
వైసీపీ కార్పొరేటర్ లదే ఇంకా హవ్వా నడుస్తుందా...
వామ్మో ఇదేమి చోద్యం రా నాయనా...
ఏసీబీ అధికారులూ.. ఎక్కుడున్నారయ్యా..
విజిలెన్స్ అధికారులు ఈ వింత కనపడ లేదా...
కనపడిన కళ్లకు లేక కాళ్లకు అడ్డు వస్తున్నాయా...
టిపిఓ..డీసీపీ లంటే తెలిసిందే గా...
పాపం సిటీ ప్లానర్ ఏ చిత్రం చూడాలో తిక మక పడితున్నాడేమో ..?
కమిషనర్ గారికే ఈ అక్రమాలు తెలియక పోయే...
మున్సిపల్ డైరెక్టర్ కేమో ఇవన్నీ తెలిసినా...
కూటమి ప్రభుత్వమా కట్టడి చేయలేని స్థితిలో ఉంటే...
ఇక ఈ అవినీతి లేని అధికారులకు అడ్డే లేదుగా...
ఇంకెన్నాళ్లీ అక్రమాలు...అక్రమ నిర్మాణాలకు అడ్డా ఆ డివిజన్ లే..విజయవాడ భవానిపురం 45వ డివిజన్ ఫిలదిలిపియా చర్చి ప్రాంతం జోజి నగర్ డోర్ నెంబర్ 76-13-92/32d,43 డివిజన్ హెచ్ ఐజి 424 లో నిర్మాణాల తీరే వేరుగా...

పూర్తి వివరాలు మీ ప్రజాభూమి లో .



# ఇది చెరగని ప్రేమకు శ్రీకారమంటూ

రంగురాల్లోడిని రంగంలోకి దింపి...
రాజుగారిపాలెం వెల్లి రాగాలు పాడి.. ఆ తరువాత...?
ఇదే మన మమతల మేడా టీఎస్సార్ మామయ్య అని..
కనివిని ఎరుగని అనురాగానికి కలకాలం వైభోగం మా..ఇంకొకటో అని ..
కారెక్కి ఉరురూ తిప్పి తిరువూరు కారులోనే ...
కళ్యాణ గంధాలు కౌగిలికి తెలుసని పుండు పుట్టినోడితో అంటూ..
రసరమ్య బంధాలు రాతిరికి తెలుసని కృష్ణ లంకలో టిల్లు తో అని...
పారాణి మిసమిసలు పదములకు తెలుసంటూ పాటల మాటున ...
పడకింటి గుసగుసలు పానుపుకి తెలుసంటూ పుండు పుట్టినోడిని పులకించి...
చిగురుటాశల చిలిపి చేతలూ పసిడిబుగ్గల పలకరింపులూ
పడుచు జంటకే తెలుసని రంగు రాల్లోడిని రంగంలో కి దింపి..
శ్రీవారికి చిరునవ్వె శ్రీమతికి
అందమని రవిగాడిని రాత్రినిద్ర పుచ్చి...
మింటికి పున్నమి జాబిల్లి అందమని అబద్ధపు బ్రతుకు బ్రతికి...



ఇంటికి తొలిచూలు ఇల్లాలు అందం
జన్మజన్మల పుణ్యఫలమని
అత్తమామలకు అన్యాయం చేసి...
జాలువారు పసిపాప నవ్వులే
అలుమగలకూ అందమని
అందరిని నమ్మించి...
ఇది చెరగని ప్రేమకు శ్రీకారం
అంటూ ఇక్కడి
సంసారాన్ని కూలద్రోసి..
కూరలమ్మే కొంపకు నిప్పు పెట్టడానికి సిద్ధమైతే...
సిగ్గు లేని చిన్నోడు కారులో తిప్పుతుంటే...
రంగురాల్లోడు రగిలి పోగా.. పుండు పుట్టిన వాడు ఉలవపాడులో ఉలిక్కిపడుతుంటే...
ఊరుమీద తిరుగుతున్న దాని ఊహల్లో ఉంటుంటే...
ఇంకెన్ని ఊర్లు ముంచుతుందో ఈ ఉప్పలపాడు బేబి...
ఓ బేబి ఇంకెన్ని బజారు వేసాలు వేస్తావే...
ఎవరా బేబి... ఏమిటా బజారు వేషాలు..

పూర్తి వివరాలు మీ ప్రజాభూమి లో..

ప్రజాభూమి

**ఆ జిల్లాలో ఆగస్టు 1 నుంచి 'నో హెల్మెట్ నో పెట్రోల్' అమలు**

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లాలో ఆగస్టు 1 నుంచి 'నో హెల్మెట్ నో పెట్రోల్' విధానం అమలులోకి రానుంది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుకు వస్తే వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనున్నారు. ఎల్లుండి నుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తుందని జిల్లా అధికారులు వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నియంత్రించేందుకు ఇండోర్ జిల్లా యంత్రాంగం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులను జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించేలా, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టులు పెట్టుకునేలా ఇండోర్‌లో ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా వస్తే పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిరాకరించనున్నట్లు ఇండోర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ సింగ్ వెల్లడించారు.ఆదేశాలు ఉల్లంఘిస్తే సంబంధిత పెట్రోల్ బంకులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏడాది జైలు శిక్ష లేదా రూ. 5 వేల జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

# సంపాదకీయం

## అసెంబ్లీకి జగన్.. సంచలన నిర్ణయం తీసుకున్నారా ..!?



వచ్చేనెల చివరి వారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సమాచారం వచ్చింది. ఈ నేపథ్యంలో మరోసారి వైసీపీ అధినేత జగన్ వ్యవహార శైలి ఎలా ఉంటుంది.. ఈ దఫా ఆయన సభకు వస్తారా వర్షాకాల సమావేశాలను సద్వినియోగం చేసుకొని ప్రజల సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడతారా అనేది ఆసక్తిగా మారింది. గత ఏడాది కాలంలో సభకు రాని విషయం తెలిసిందే. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప సభకు వచ్చేది లేదని జగన్ తేల్చి చెప్పారు. దీనిపై హైకోర్టులో కేసు నడుస్తోంది. అయితే సొంత పార్టీలోనూ అదే విధంగా ప్రతిపక్షాల నుంచి కూడా సభకు వెళ్లాలి అన్న డిమాండ్ అయితే పెరుగుతుంది.11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా.. సభకు వెళ్లాలని, సమస్యలు ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే అవకాశం ఉంటుందని సొంత పార్టీ నాయకులు కూడా చెబుతున్నారు. ఇక కాంగ్రెస్, కమ్యూనిస్టుల నుంచి కూడా ఇదే తరహా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రజలు గెలిపించినప్పుడు సభకు వెళ్లాల్సిన బాధ్యత జగన్ పై ఉంటుందన్నది వారు చెబుతున్న మాట. ఈ క్రమంలో వర్షాకాల సమావేశాల్లో జగన్ పార్టిసిపేట్ చేసే అవకాశం ఉందని ప్రస్తుతం తాడేపల్లి వర్గాల్లో చర్చ నడుస్తుంది. గత ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితం అయిన తర్వాత ప్రజల్లో సింపతి ఎలా ఉంటుంది? ప్రజలు వైసిపిని ఇంత ఘోరంగా ఓడించిన తర్వాత ఒకింత ఇబ్బందికర పరిస్తితిని జగన్ ఎదుర్కొన్నారు. అయితే ఇటీవల కాలంలో చేపట్టిన పర్యటనలు వైసీపీలో జోష్ నింపాయి. ముఖ్యంగా జగన్ బయటకు రావాలన్నటువంటి చర్చ అయితే పెద్ద ఎత్తున జరిగింది. అదేవిధంగా జగన్ బయటకు వస్తే సమస్యలపై ప్రభుత్వం స్పందిస్తున్న తీరు కూడా రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది. ఈ పరిణామాలు అంచనా వేసి సభకు రావడం ద్వారా ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే అవకాశం ఉందన్న వాదన సీనియర్ నాయకుల నుంచి వినిపిస్తోంది. అయితే, దీనిపై ఇంకా జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఆయన వైసిపి తరపున పోరాటాలు చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్తున్నారు. అయితే, ఇవి ప్రజా పోరాటాలా? సభ సమరాల అనేదానిపై స్పష్టత లేదు. ప్రస్తుతానికైతే పార్టీ తరపున గెలిచిన 11 మందిలో ఐదారుగురు సభకు వెళ్లాలని భావిస్తున్నారు. తద్వారా సమస్యలు ప్రస్తావించడం తోపాటు నియోజకవర్గాలకు నిధులు సమకూర్చుకునే అవకాశం కూడా ఉంటుందని భావిస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజల్లో ఎమ్మెల్యే పనిచేస్తున్నారు అన్న భావనను కల్పించేందుకు అవకాశం ఉంటుందని వారు అంచనా వేసుకుంటున్నారు. వాస్తవానికి గతంలోనే కొందరు ఈ ప్రతిపాదన చేశారు. కానీ జగన్ మాత్రం ఒప్పుకోలేదు. ఇప్పుడు మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో జగన్ కూడా మారాల్సిన అవసరం ఏర్పడింది. మరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాలి.

## కృష్ణ..కృష్ణా...నీ అవినీతికి అడ్డే లేక పోయేనే...?

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు.

ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్-SMBC మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.ఎంఎస్ఎంఈలు... ఏపీఐఐసీ... జాయింట్ వెంచర్లుపెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హోల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హోల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పవనన్నా...ఏమిటన్న ఇది..?!

మొదటిపేజీ తరువాయి

ఇవే కాకుండా మరో పేట పట్టణ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న మాజీ కౌన్సిలర్ గతంలో గ్రావెల్ మైనింగ్ నడపడానికి ప్రయత్నాలు చేస్తే అడ్డుకోని మట్టి తవ్వే యంత్రాలను సూళ్లూరుపేట ఆర్డిఓ సీజ్ చేయడం ఈ వార్తలు నిజం చేసేలా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికయిన జనసేనాని ఈ అక్రమ మైనింగ్ పై ముందస్తు చర్యలు చేపట్టాలని అక్కడి జనసైనికులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన అమెరికా- ఆగస్టు 1 నుంచి అమల్లోకి

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నదంతా చేశారు. భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. ఆగస్టు ఒకటి నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తా యని చెప్పారు. చాలా కాలంగా భారత్ తమకు మిత్ర దేశంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయినప్పటికీ భారత్ విధిస్తున్న అధిక సుంకాల కారణంగా ఇన్నేళ్లలో అమెరికాతో చాలా తక్కువ వాణిజ్యం జరిగినట్టు ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు.

భారత్‌కు జరిమానా

భారత్, రష్యాతో వాణిజ్యం చేయడంపై ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు. రష్యా నుంచి భారత్ చాలా వరకు సైనిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో చైనా, భారత్ ఉన్నాయని తెలిపారు. ఓ వైపు ఉక్రెయిన్‌లో రష్యా చేస్తున్న దాడుల్లో మరణాలను అడ్డుకోవాలని అందరూ చూస్తుంటే భారత్ మాత్రం రష్యా నుంచి కొనుగోళ్లు చేస్తోందని చెప్పారు.

ఇది ఏ మాత్రం మంచిది కాదన్న ట్రంప్ ఇందువల్లనే అమెరికాలోకి దిగుమతయ్యే భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు చెప్పారు. రష్యాతో భారత్ వాణిజ్యం కారణంగా పెనాల్టీ కూడా విధించనున్నట్టు ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.ట్రంప్ తాజా టారిఫ్స్‌పై ఇండియా నుంచి ఇంకా ఎలాంటి ప్రతిస్పందిన రాలేదు. వచ్చే నెల యూఎస్ బృందం భారత్‌కు రానుంది. 6వ విడత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించనుంది. ఈలోగానే ట్రంప్ భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. గతవారం ఇరుదేశాల మధ్య 5వ రౌండ్ చర్చలు వాషింగ్టన్‌లో జరిగాయి. భారత్ ప్రత్యేక కార్యదర్శి (డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్) రాజేశ్ అగర్వాల్, దక్షిణ, మధ్య ఆసియా అసిస్టెంట్ యూఎస్ వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ ఈ చర్చలు జరిపారు. ఆగస్టు 1కి ముందే తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకోవాలనే లక్ష్యంతో ఇరుపక్షాలు ఈ చర్చలు జరిపాయి.

టారిఫ్ వార్

అమెరికాలో ట్రంప్ రెండోసారి అధికారంలో వచ్చాక అమెరికా దిగుమతులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లపై దృష్టి పెట్టారు. ఏప్రిల్ 2న అన్ని దేశాలపై ప్రతీకార సుంకాల మోత మోగించారు. ఆయా దేశాలు అమెరికాపై విధిస్తున్న సుంకాల్లో 50 శాతం విధించారు. భారత్‌పై 26 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ఆ సమయంలో ప్రకటించారు. అనంతరం ఆయా దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చునేందుకు 90 రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేశారు. అప్పటిదాకా అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించారు. అనంతరం ఆ గడువు ముగియడంతో ఆగస్టు 1 వరకు పొడిగించారు.<

వ్యాపారం పెరిగింది కానీ!

ఈ ఏడాది సెప్టెంబర్-అక్టోబర్ నాటికి ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) మొదటి దశను పూర్తి చేయాలని ఇండియా, అమెరికా చూస్తున్నాయి. అంతకంటే ముందు మధ్యంతర వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికాకు భారత్ ఎగుమతులు 22.8 శాతం పెరిగి 25.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మరోవైపు అమెరికా నుంచి భారత్ చేసుకుంటున్న దిగుమతులు 11.68 శాతం పెరిగి 12.86 బిలియన్ డాలర్లకు చేరాయి. కానీ తాజాగా ట్రంప్ భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం.

## NISAR' ప్రయోగం విజయ వంతం- నింగిలోకి దూసుకెళ్లిన 'GSLV-F16' రాకెట్

మొదటిపేజీ తరువాయి

దీనిని హీలియోసింక్రోనస్ ఆర్బిట్ అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఒక ఉపగ్రహం ప్రతిరోజూ ఒకే స్థానిక సమయంలో భూమిపై పాయింటవుట్ చేసిన బిందువు మీదుగా వెళుతుంది. ఈ సూర్య-సమకాలిక కక్ష్య ఇమేజింగ్, నిఘా, వాతావరణ ఉపగ్రహాలకు ఉపయోగపడుతుంది. ఇకపోతే 'NISAR' ఉపగ్రహం అంతరిక్షం నుంచి భూమిపై ఒక సెంటీమీటరు కంటే తక్కువ వైశాల్యాన్ని కూడా హైరిజల్యూషన్‌లో చిత్రాలు తీయగలదు. ఇది రోజుకు 14 సార్లు భూమిని చుట్టు ముడుతుంది. ఇది భూ ఉపరితంపై ప్రతి కదలిక లేదా మార్పును ప్రతి 12 రోజులకు రెండు సార్లు స్కాన్ చేస్తుంది.ఈ మిషన్ ద్వారా భూ ఉపరితల మార్పులకు కారణాలను కనుగొ న వచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. సంయుక్త భూ పరిశోధన మిషన్ కోసం ఈ 'NISAR' అంటే NASA-ISRO సింథటిక్ ఎపర్చర్ రాడార్‌ను భారత్, అమెరికా కలిసి అభివృద్ధి చేశాయి. ఈ రెండు దేశాల అంతరిక్ష సంస్థలు నాసా, ఇస్రో పేరు కలిసివచ్చేలా ఈ వ్యవస్థకు ఆ పేరు పెట్టారు. ఈ మిషన్ బడ్జెట్ దాదాపు రూ.12,500 కోట్లు కావడం గమనార్హం.

## కృష్ణా నది వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఎగువన వర్షాలు పడటంతో పులిచింతల నుంచి 60 వేల క్యూసెక్కులుకు పైగా వరద నీరు రావడంతో.. ప్రకాశం బ్యారేజీ 70 గేట్లలో 55 గేట్లను అడుగుపైకి, 15 గేట్లను రెండు అడుగులు పైకి ఎత్తి నీటిని కిందకు వదిలేయడం జరుగుతోందని.. వరదల నేపథ్యంలో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని, అధికారులను కూడా అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.బుధవారం సాయంత్రం కలెక్టర్ లక్ష్మీశ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద పరిస్థితిని పరిశీలించారు. అధికారుల నుంచి వరద నీటి ప్రవాహానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గురువారం ఉదయం నాటికి లక్ష క్యూసెక్కులకు, రెండు రోజుల్లో మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశముందని, ఈ నేపథ్యంలో కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉన్నారని.. బ్యారేజీ ఎగువ, దిగువ వైపుల ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యంగా మత్స్యకారులను చేపల వేటకు వెళ్లకుండా అవగాహన కల్పించామన్నారు. విజయవాడలో దాదాపు 43 లోతట్టు ప్రాంతాలను గుర్తించామని.. వీటిని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సమీపంలో పునరావాస కేంద్రాలతో మ్యాప్ చేసినట్లు తెలిపారు. ఒకవేళ ముంపు ముప్పు ఉన్నట్లయితే ఈ కేంద్రాలను తరలిస్తామని వివరించారు. డ్రెయినేజీ వ్యవస్థలు సరైన విధంగా ఉండేలా నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బుడమేరు, పులివాగు, కోతుల వాగు తదితర ప్రాంతాల విషయంలోనూ అప్రమత్తంగా ఉన్నామన్నారు. వరదలపై జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని, ఎవరైనా సమస్యలను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని.. వచ్చే రెండు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. భయపడ్సిన పనిలేదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహనరావు, ఈఈ ఆర్.రవికిరణ్, డీఈ ఎన్.అజయ్‌బాబు, బ్యారేజ్ జేఈ సత్య రాజేష్ తదితరులు ఉన్నారు.

## ట్రంప్ మాటలు అబద్ధమని మోదీ చెప్పలేకపోతున్నారు

న్యూఢిల్లీ:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పలేకపోతున్నారని కాంగ్రెస్ విమర్శించింది. భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్ దాదాపు 30సార్లు చెప్పిన నేపథ్యంలో దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ట్రంప్ ప్రస్తావన తీసుకురాలేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు. కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ చెప్పలేరని, అలా చేస్తే ట్రంప్ సత్యాన్ని బయటపెడతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

"ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి చెప్పలేదు. అక్కడ ఏం జరిగిందో స్పష్టంగా ఉంది. ఆయన ట్రంప్ అబద్ధం ఆడుతున్నారని చెప్పలేకపోతున్నారు. అది అందరికీ తెలుసు. అదే వాస్తవం. ట్రంప్ చెప్పేది అబద్ధమని చెబితే, ఆయనే బహిరం గంగా నిజం చెబుతారు. అందుకే ప్రధాని ఏం చెప్పలేకపోతున్నారు." అని రాహుల్ అన్నారు. వాణిజ్య ఒప్పందం కోసం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ స్పష్టం చేసి ఉండాల్సిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభిప్రాయపడ్డారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అబద్ధం చెబుతున్నారని తెలిపేందుకు ప్రధాని మోదీకి ధైర్యం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయంలో ఏదో అనుమానంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము ఎప్పుడూ అంగీకరించలేదని, అది ఇప్పటికీ ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అలాంటిది దీనిని వారు ఎందుకు అంగీకరించారని, ఇందుకు గల కారణాలు ఏంటో వారు దేశానికి చెప్పాలని ఖర్గే ప్రశ్నించారు. "మోదీ తన రెండు గంటల ప్రసంగంలో ఒక్కసారి కూడా ట్రంప్ పేరును ప్రస్తావించలేదు. 'ట్రంప్ అబద్ధం చెబుతున్నారు, అలాంటి అర్థంలేని విషయాలను మేము సహించము' అని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించి, దేశ ప్రతిష్టను వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పి ఉండాలి." అని ఖర్గే అభిప్రాయపడ్డారు.

అంతకుముందు మంగళవారం ఆపరేషన్ సిందూర్‌పై చర్చ సందర్భంగా మాట్లాడిన రాహుల్ గాంధీ, ప్రధాని మోదీకి పలు ప్రశ్నలు సంధించారు. "ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపానని డొనాల్డ్ ట్రంప్ 29 సార్లు చెప్పారు. ఒకవేళ ఆయన అబద్ధం చెప్పి ఉంటే అదే విషయాన్ని సభకు వచ్చి ప్రధానిని చెప్పమనండి. ఆయనకు( ప్రధాని మోదీ) ఇందిరా గాంధీలా ధైర్యం ఉంటే సభకు వచ్చి డొనాల్డ్ ట్రంప్ అబద్ధాలు ఆడుతున్నారని చెప్పమనండి. యుద్ధ విమానాలు కోల్పోలేదని చెప్పమనండి. ఇందిరాగాంధీలో 50 శాతం ధైర్యం ఉన్నా ఈ విషయాలన్నీ సభలో చెప్పమనండి." అని అడిగారు.

ప్రజాభూమి



# సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం




ప్రజాభూమి ప్రతినిధి, నర్సీపట్నం:

ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేకం దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్ కలెక్టర్ వి.వి రమణ, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ జె. సురేంద్ర సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలుకు చెందిన హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పోస్టర్ విడుదల చేశారు.కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ నర్సీపట్నం డివిజనల్ మేజిస్ట్రేట్వి.వి రమణ మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో యాక్షన్ ఎగైనెస్ట్ ట్రాఫికింగ్ అండ్ సెక్సువల్ ఎక్స్‌ప్లటేషన్ ఆఫ్ చిల్డ్రన్ ఇండియా సమిద స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ప్రత్యేక పోస్టర్ ను రూపొందించారనిపేర్కొన్నారు. డిఎస్పి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ మానవ అక్రమ రవాణాను అంతమొందించడంలో న్యాయవ్యవస్థ పోలీసు వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. మానవ అక్రమ రవాణా ఒక సామాజిక సమస్య మాత్రమే కాదు, ఇది ఒక సుస్థిరమైన ఆర్గనైజ్డ్ క్రైమ్ అని దీనికి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలను అమలు చేయడం, ఇంటెలిజెన్స్ ఆధారిత విచారణలు జరపడం, నిందితులను పట్టుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. బాధితులు మాత్రమే కాదు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర మాట్లాడుతూ %–% "మానవ అక్రమ రవాణా నిరోధక చర్యలతో పాటు బాధితుల హక్కులు, గౌరవం, నష్టపరిహారం, మానసిక వైద్యం జాప్యం లేకుండా పునరావాసం కల్పించడం అత్యంత ముఖ్యం" అని పేర్కొన్నారు. సమిద స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.వీరభద్ర రావు మాట్లాడుతూ విడుదల చేసిన పోస్టర్ ద్వారా మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రతి పోలీసు అధికారి, న్యాయవాది, సామాజిక కార్యకర్తలతో కలసి పనిచేయాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. చట్టాన్ని అమలు చేయడంలో సాంకేతికత వినియోగం, జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలు ఏజెన్సీల మధ్య సమన్వయం పెంపొందించడం చాలా అవసరమని పోస్టర్ ద్వారా తెలియజేశారు.కార్యక్రమంలో సమిద ప్రోగ్రామ్ మేనేజర్ వరహాలబాబు, సిబ్బంది సంధ్యా రాణి, లక్ష్మీ, బాలనాగేశ్వరరరావు, కర్రి నాగేశ్వరరావు, అశ్వని, భాగ్య వరలక్ష్మి అప్పలనరస సిద్ధాబత్తుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి




ప్రజాభూమి, ముదిగుబ్బ

బుక్కపట్నం మండలంలోని కృష్ణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఆకస్మికతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపి గదిని ఫార్మసిస్ట్ గదులను పరిశీలించారు. అనంతరం చికిత్సలు పొందుతున్న రోగాలతో ఎమ్మెల్యే మాట్లాడారు. అక్కడ సిబ్బంది పనితీరు పై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డా. మానస ఆసుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ నారాయణస్వామి, గోనుగుంట్ల హరి, గీత ప్రసాద్, కృష్ణాపురం లక్ష్మీనారాయణ, యదాలంకపల్లి సత్యనారాయణ, పాముదుర్తి వెంకట్, బుక్కపట్నం బాలు, మహిళా నాయకురాలు లావణ్య తదితరులు ఉన్నారు.

# లేపాక్షి నవోదయ విద్యాలయలో ముగిసిన సైన్స్ ఎగ్జిబిషన్.



ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి లోని జవహర్ నవోదయ విద్యాలయలో రెండు రోజులపాటు జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ బుధవారం ముగిసింది. మంగళవారం సైన్స్ ఎగ్జిబిషన్ హైదరాబాద్ రీజియన్ నవోదయ విద్యాలయ సమితి అసిస్టెంట్ కమిషనర్ సూర్య ప్రకాష్ రావు ప్రారంభించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో 18 నవోదయ విద్యాలయాలు పాల్గొన్నాయి. ఒక్కో విద్యాలయం నుండి ఏడు మంది విద్యార్థులు ఎగ్జిబిషన్లో తాము తయారుచేసిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. వందలాదిగా విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించారు. బెంగళూరు అర్బన్ నవోదయ విద్యాలయ విద్యార్థులు ప్రదర్శించిన ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ అనే ఎగ్జిబిట్ కు ఓవరాల్ ఛాంపియన్షిప్ లభించింది. బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన విద్యార్థులకు లేపాక్షి నవోదయ ప్రిన్సిపల్ నాగరాజు షీల్డ్ ను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మారాల సహకార సంఘం పాలకవర్గం ప్రమాణం



ప్రజాభూమి, ముదిగుబ్బ

బుక్కపట్నం మండలం మారాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి హాజరై అభినందించారు. సంగం చైర్పర్సన్ గా అప్పస్వామి, డైరెక్టర్లుగా వేదాలంకపల్లి ముత్తులూరి ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి చే సొసైటీ సీఈవో రామాంజనేయులు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి డా పల్లె రఘునాథ్ రెడ్డి వారికి సూచిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు బుక్కపట్నం సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బాలు, గంగాధర, శివారెడ్డి, గోనుగుంట్ల హరి, నాగరాజు, యాదాలంక పల్లి సత్యనారాయణ, గీతా ప్రసాద్, కృష్ణాపురం లక్ష్మీనారాయణ, పాందుర్తి వెంకట్, కృష్ణమూర్తి, మహిళా నాయకురాలు లావణ్య, బిజెపి రమణ, చేన్నకృష్ణ, డీలర్ చంద్ర, తిమ్మా నాయుడు, దుర్గాప్ప పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.2 లక్షలు ఎమ్మెల్యే అందజేత

ప్రజాభూమి, ముదిగుబ్బ



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బుధవారం రూ.2 లక్షలు చెక్కును అధికారులు అందజేశారు. బుక్కపట్నం మండలంలోని గసికవారిపల్లికి చెందిన డేరంగుల వెంకట రాముడు అను రైతు గతంలో ముదిగుబ్బ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇతను మారాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యుడుగా ఉన్నాడు. ఈ క్రమంలో సంఘం నుండి మృతుని కుటుంబానికి రెండు లక్షలు మంజూరు అయింది. అందుకు సంబంధించిన మొత్తాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మృతుడి భార్య చెన్నమ్మ అందుకుంది. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అప్పస్వామి, మండల కన్వీనర్ ప్రధాన కార్యదర్శి గంగాధర, మల్లిరెడ్డి, యాదాలంకపల్లి ఆంజనేయులు, మాజీ సర్పంచి నారాయణస్వామి, గోనుగుంట్ల హరి, గశికవారిపల్లి శివారెడ్డి, నాగరాజు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి - గ్రామ పంచాయతీ లకు నిధులు కేటాయించాలి

## ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి ,వేముల



రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక, కొనే వారు లేక, వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు లబో దిబో మంటుంటే కేంద్రం లోని మోడీ ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలు అమాంతంగా పెంచడం శోచనీయమని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రసాయన ఎరువుల ధరలు బస్తా మీద రూ 50 నుంచి 330 వరకు పెరిగాయని దీనికి తోడు యూరియా కొరత రైతులను ఇబ్బంది పెడుతోందని అన్నారు. ఖరీఫ్ సీజన్ కు గాను కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు 1,30,000 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించింది. కానీ ఇప్పటివరకూ కేవలం 49,485 మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది. ఇంకా 80,519 మెట్రిక్ టన్నులు రావలసి ఉందని తెలిపారు. పెంచిన ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలని, యూరియా కొరత లేకుండా చూడాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

**గ్రామ పంచాయతీ లకు నిధులను బదలాయించాలి**

గ్రామ పంచాయతీ లకు కేంద్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధుల కింద రెండు విడతలుగా రూ 2109 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదలచేసింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులను సంవత్సరం కావస్తున్నా బదలాయించలేదు. వెంటనే రూ 2109 కోట్లు గ్రామ పంచాయతీలకు బదలాయించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

**ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్ బకాయిలు**

2024 తొలి క్వార్టర్ నుంచి ఇప్పటివరకు 6 క్వార్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయలేదు. ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్ కింద రూ 4200 కోట్లు, స్కాలర్ షిప్ కింద రూ 2200 కోట్లు, వెరసి రూ 6,400 కోట్ల బకాయిలు ఉన్నాయి. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక కళాశాల యాజమాన్యాలు ఇబ్బందిపడుతున్నాయి. సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థుల మీద ఒత్తిడి చేస్తున్నాయి. పై చదువులకు పోలేక, ఉద్యోగాలకు పోలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే రూ 6400 కోట్లు విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# హామీలు అమలు చేసే వరకు పోరాటం

## వైకాపా శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం సాగిస్తుంటామని మాజీ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన పరిగిలో 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆచరణ సాధ్యం కాని అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు హామీలు నెరవేర్చే వరకు వైసిపి వదిలేది లేదంటూ హెచ్చరించారు. మంత్రి సవిత పనితీరు చూస్తే ఆశ్చర్యమేస్తోందన్నారు. తన అనుచరులతో కియా పరిశ్రమలోకి వెళ్లి సిబ్బందిని బెదిరించి కాంట్రాక్ట్ పనులను చేజిక్కించుకున్నారని విమర్శించారు. రాత్రి తర్వాత పగలు అనేది తప్పక వస్తుందని, మా ప్రభుత్వం వచ్చాక సినిమా చూపిస్తానంటూ పేర్కొన్నారు. మంత్రి సవిత ఇప్పటికైనా అరాచక రాజకీయ కార్యక్రమాలు మానుకొని ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. రాజకీయాల శాశ్వతం కాదని, ప్రజలకు ఏం చేశామన్నదే ముఖ్యమన్నారు. ఒకటి, రెండు రోడ్లు వేసి అంతా అభివృద్ధి జరిగినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకోవడం మంత్రికి పరిపాటిగా మారిందన్నారు. అభివృద్ధి అంటే దానికి అర్థం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అభివృద్ధి సామ్రాట్ వైయస్ జగన్ ను విమర్శించే హక్కు, మీ స్థాయి కాదని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి మంచిని కోరిన సామ్రాట్ జగన్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరించుకోండి

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ, హిందూపురం పురపాలక సంఘ పరిధిలో 17 అనధికార లేఅవుట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఆయా యజమానులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనధికార లేఔట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణ పథకం సంబంధించిన గతంలో జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం. 10, యం.ఏ.యు.డి. (యం), తేదీ: 08-01-2020ను జీవోను సవరిస్తూ జి.ఓ.యం.యస్.నెం.134, యం.ఏ.యు.డి. (యం), తేదీ:26-07-2025 ద్వారా అనధికార లేఔట్లను లేదా అందులో ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. వాటికి సంబంధించిన అర్హత 30.06.2025 లోపు రిజిస్టర్ అయిన ప్లాట్లు మాత్రమే రెగ్యులరైజ్ కు అర్హులు అవుతారని, లేఅవుట్ లో కనీసం ఒక ప్లాట్ అప్పటికి క్రయవిక్రయాలు జరిగినట్లు ఉండాలని సూచించారు. అనధికార లేఔట్లు, పాట్లు యజమానులు పట్టణ ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీటికి సంబంధించిన పూర్తి సమాచారం కోసం మున్సిపల్ కార్యాలయం లోని పట్టణ ప్రణాళిక విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ను సంప్రదించాలని కమిషనర్ వివరించారు.

# ఘనంగా జరిగిన అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని రుషి విద్యాలయ పాఠశాలలో విద్యార్థుల నడుమ అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్నేహబంధం యొక్క గొప్పతనాన్ని, శ్రీకృష్ణుని కుచేలుని కథ ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. స్నేహానికి ధనిక ,పేద,కులం, మతం,అన్ని భేదాలు లేదని వారు తెలిపారు. కావున విద్యార్థులందరూ కూడా స్నేహభావంతో మెలిగినప్పుడే చక్కటి జీవితము లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు- కుచేలుడు, దుర్యోధన-కర్ణ వేషములు ధరించిన వైనం అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్,రెడ్డి సిఏఓ రవీంద్ర,వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి పాల్గొన్నారు.

# ఆంధ్ర జానపద గీత పరిశోధనా పత్రాన్ని సమర్పించిన ధర్మవరం పట్టణ ప్రముఖ జానపద గాయని సోమిశెట్టి సరళ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఆంధ్ర జానపద గీతా పరిశోధనా పత్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణ ప్రముఖ జానపద గాయని సోమిశెట్టి సరళ ఈనెల 28వ 29వ తేదీలలో కర్ణాటకలోని రామనగరం జిల్లాలో జరిగిన సమావేశంలో పాల్గొని తన జానపద గీతా పరిశోధనా పత్రాన్ని వారు సమర్పించారు.ఈ సందర్భంగా తన గాత్రములో తెలుగు జానపద మాధుర్యాన్ని జాతీయ స్థాయిలో వినిపించారు. జానపద సాహిత్యంలో పొందుపరచబడిన విలువలు వాటి విలువలను కోల్పోతున్నాయని, జానపద నృత్యం, సంస్కృతి నేపథ్యంలో భారతదేశం యొక్క మొత్తం స్వభావాన్ని పరిశీలించి పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేరళ జానపద అకాడమీ కార్యదర్శి అజయ్ కుమార్, చిత్రదుర్గ జిల్లా కన్నడ, సాంస్కృతిక శాఖ సహాయ సంచాలకులు బిల్లుంబ, గురునాథ్, తాలూకా కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు దినేష్, కేరళ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,, తెలంగాణ, మహారాష్ట్ర నుండి 60 మందికి పైగా పరిశోధకులు రావడం జరిగిందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీజేపీ నాయకుడిని పరామర్శించినహరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



బత్తలపల్లి మండలానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కావేటి మల్లికార్జున బుధవారం రోజు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయానికి ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో, మార్కెట్ యార్డు సమీపంలో వాహనం అదుపుతప్పి పడిపోయిన ఘటనలో తలకు తీవ్ర గాయాలు తలెత్తినట్లు తెలిసింది.ప్రమాద విషయం తెలిసిన వెంటనే మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మల్లికార్జున ని పరామర్శించారు. అనంతరం వైద్యుల చేత చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకొని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, మల్లికార్జున పార్టీకి సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న సమర్ధవంతమైన నాయకుడు. ఆయన త్వరగా కోలుకోవాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తాం అని పేర్కొన్నారు.

# అనధికారకంగా అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు

## ధర్మవరం సంఘటనపై జిల్లా ఎస్పీ సీరియస్

## దాడికి పాల్పడిన వడ్డీ వ్యాపారస్తులపై కేసులు నమోదు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



సామాన్య ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని అనధికారకంగా వడ్డీ వ్యాపారాలను నడుపుతూ అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై పోలీస్ శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న హెచ్చరించారు.ధర్మవరం పట్టణంలో ఆదివారం వడ్డీ వ్యాపారస్తులు, భారతి,రమణ అనే వ్యక్తి ఇంట్లో కి చొరబడి వారి కుటుంబంపై దాడి చేసిన సంఘటన పై జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకున్నారు.దాడికి పాల్పడిన నిందితులపై వెంటనే ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని అంతేగాక వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు.పరారీలో ఉన్న నిందితుల కోసం డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. ధర్మవరం పట్టణంలో అనధికారకంగా వడ్డీ వ్యాపారాలు నడుపుతూ వడ్డీ వ్యాపారం ముసుగులో ప్రజలను దోపిడీ చేస్తున్నారని అటువంటి వారిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు.అధిక వడ్డీ వ్యాపారస్తుల నుండి ఎవరైనా ఇబ్బందులు పడుతున్న బాధితులు ఉంటే ముందుకు రావాలని ఎస్పీ తెలియజేశారు.

ప్రజాభూమి

ఏలూరు

## క్రైస్తవ పాస్టర్లను సంక్షేమను ఆదుకోవాలంటూ ఎమ్మెల్యేకు వినతి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



పోలవరం నియోజకవర్గంలోని క్రైస్తవ పాస్టర్ల సంక్షేమానికి కృషి చేయాలనే లక్ష్యంతో ఇటీవలే ఏర్పాటు అయిన పాస్టర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం కమిటీ అధ్యక్షుడు బి. ఎజ్రా శాస్త్రి నేతృత్వంలో బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు నియోజకవర్గంలోని పలు సమస్యలు, సమాజంలో ఎదుర్కొంటున్న అడ్డంకులు, వారికోసం అవసరమైన ప్రభుత్వ సహాయాలపై ఎమ్మెల్యే కి వివరించారు. క్రైస్తవ పాస్టర్ల కోసం ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలని, వారికి న్యాయం జరగాలనే దిశగా కార్యాచరణ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పందిస్తూ "నియోజకవర్గంలోని ప్రతి వర్గానికీ మద్దతుగా ఉండటమే నా ప్రధాన బాధ్యత. క్రైస్తవ పాస్టర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులతో చర్చించి తగిన పరిష్కారాలు చూపుతాను. మతసామరస్యానికి పాలకుడు ఒక మానవతావాది అయి ఉండాలి. ఇది నా కర్తవ్యం." అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాస్టర్స్ కమిటీకి చెందిన పలు ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించుకోవాలి

### గ్రాఫిక్స్ గురించి ప్రతి ఒక్కరు చేయించుకోవాలి : ఏవో డి ముత్యాలరావు

ప్రజా భూమి, కామవరపుకోట




రైతుల ప్రతి ఒక్కరు గ్రాఫి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి డి ముత్యాలరావు అన్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి మండల ఉద్యాన అధికారి వారి ఆధ్వర్యంలో తడికలపూడి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమంలో గ్రామంలో ఉన్న నాయకులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పశు శాఖ వారు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చర్చించిన అంశాలు గ్రామంలో ఉన్న రైతులందరూ కూడా తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి సూచించడం జరిగింది. వరి పంట వేసిన రైతులు క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ కట్టవలనని తెలియజేశారు కౌలు రైతులు అందరూ కూడా కవులు కార్డులు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేయడం జరిగింది. గ్రామంలో ఉన్న రైతులు తమ యొక్క పొలాల్లో అవసరమైతే తప్ప పురుగుమందులు వాడుకూడదని తెలియపరిచారు ఎక్కువ మోతాదులో పురుగుమందులను వాడకుండా ప్రకృతి వ్యవసాయం కషాయాలను వాడడం మంచిదని ఎరువులు పురుగుమందులు అవసరమైన మేరకు వినియోగించుకోవాలని అన్నారు. జింక్ మరియు బుడి జింక్ పొలాల్లో అవసరమైన మోతాదు వరకే వాడాలని వ్యవసాయ మండల వ్యవసాయ శాఖ అధికారి డి ముత్యాలరావు రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితోపాటు గ్రామంలోని రైతులు పాల్గొని మండల వ్యవసాయ అధికారిని రైతులు వారికున్న పంటలపై అవగాహన పంటలు ఏ విధంగా పండిస్తే మంచి లాభాలు వస్తాయో పంటలపై అవగాహన వారికి ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## నూతన భవనంలోకి పోలీస్ స్టేషన్ తరలింపు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



బుట్టాయగూడెం పోలీస్ స్టేషన్ ను అత్యాధునిక సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన భవనంలోకి తరలించారు. ఈనెల 23వ తేదీన పోలవరం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత నియోజక వర్గంలో నూతనంగా నిర్మించిన బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం పోలీస్ స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభించారు. బుట్టాయిగూడెంలో సుమారు 2.5 కోట్ల రూపాయల వ్యయంతో అన్ని సౌకర్యాలతో, అత్యంత ఆధునికంగా నిర్మించిన బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ లో బుధవారం సిఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్సై దుర్గా మహేశ్వరరావు పోలీస్ స్టేషన్ కార్యకలాపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ దుర్గామహేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో కోడి పందాలు, జూదం, తదితర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం ఉక్కు పాదం మోపుతామని, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారని చెప్పారు. యువత ఈవ్ టీజింగ్, చెడు అలవాట్లకు దూరంగా క్రమశిక్షణతో నలగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.జ్యోతి, మండల రెవెన్యూ అధికారి టివి.చలపతిరావు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సురేష్, పాల్గొని, పోలీస్ అధికారులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ

ప్రజాభూమి, వేలేరుపాడు



ప్రభుత్వం ప్రవేశపెట్టదలచిన స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు పెట్టే యోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సంతకాలు సేకరించిన వారిలో అఖిలపక్షం నుంచి పిట్టా ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, మడకం ఏసు, కారం వెంకటేష్, ముత్యాలరావు, వీరన్న, వెంకటరావు ,నాగేంద్రం, ఇబ్రహీం వెంకటస్వామి భీమయ్య ,జానుబాబు ,మధు, కన్నారావు తదితరులంతా ఉన్నారు.

## గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి.ఐటిడిఎ పి ఓ కె. రాములు నాయక్,


ప్రజాభూమి, బుట్టాయగూడెం.



గిరిజన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కోటరామచంద్రపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కె. రాములునాయక్ తెలిపారు. గిరిజన మారుమూల గ్రామమైన మోదిల గ్రామాన్ని బుధవారం పి వో రాములు నాయక్ సందర్శించారు. గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారియుక్క సమస్యలను అడిగితెలుసుకున్నారు. గ్రామస్తుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కరమయ్యే విధంగా కృషిచేస్తానని పి ఓ అన్నారు. ఈసందర్భనలోడి.ఇ., ట్రైబల్ వెల్ఫేర్, డి.ఇ., హౌసింగ్, డి.ఇ., విద్యుత్ శాఖ, ఎఫ్.ఆర్.ఓ., కుక్కునూరు మరియు అలివేరు గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి ఎస్సైగా క్రాంతి కుమార్ బాధ్యతలు చేపట్టారు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈక్కడ పని చేసిన ఎస్ఐ కుకునూరు బదిలీ అవ్వడంతో గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న నేపథ్యంలో రాజమండ్రి నుండి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మండలంలో పేకాట, కోడిపందాలు జూదం వంటి వాటిపై ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## విద్యుత్ చార్జీల నిలువు దోపిడిని అరికట్టాలి! ఆగస్టు 5న ధర్నా జయప్రదం చేయాలి!

### వామపక్షాలు సంతకాలు సేకరణ!

ప్రజాభూమి, జీలుగుమిల్లి



విద్యుత్ చార్జీల నిలువ దోపిడి ఆపాలని జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఈరోజు వామపక్ష ప్రజాసంఘాల నాయకులు ఈబిచర్ల భూషణం, కారం ధారయ్య, తగరం బాబురావు, తెల్లం దుర్గారావు సిరి బత్తుల సీతారామయ్య,కటం నాగేశ్వరరావు, ప్రజా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదకర స్మాటర్ మీటర్లను రద్దు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంతకాల సేకరణ

గత వైసిపి ప్రభుత్వం 9సార్లు కరెంటు చార్జీలను పెంచి 32 వేల కోట్ల భారం వేసింది ఇక బాధలు ఉండదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇవ్వడం జరిగిందని ప్రతిపక్షంలో ఉండగా మంత్రి లోకేష్ మాట ఇచ్చి నమ్మకద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వేదిక నాయకులు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని ఆదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త స్మార్ట్ మీటర్లను బిగించడం జరుగుతుందని ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు విధానం మార్పు విద్యుత్తు పంపిణీ ప్రైవేటీకరణకు కార్పొరేటర్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలో భాగంగా అభివర్ణించారు. ఇది ఒక అడుగు సెల్ ఫోన్ తరహాలో ఇక ముందుగానే డబ్బు చెల్లించి కరెంట్ కూడా ఛార్జ్ చేసుకోవాలి ఈ పద్ధతి వలన బడా కంపెనీలు దేశంలో 23 లక్షల కోట్ల అడ్వాన్స్ రూపంలో జనం నుండి గుంజుతున్నాయి. ఈ మీటర్ ఖర్చు సింగిల్ ఫేస్ కు 9000 త్రీఫేస్ కి 17000 93 నెలలో వాయిదాల పద్ధతిలో జనం నుండే వసూలు చేస్తారని ఈ విధానాలు కరెక్ట్ కాదని అన్నారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కేంద్ర విద్యుత్తు చట్టాన్ని సవరణలు చేస్తుందని ఇంకా ఆమోదం కాకముందే అమలు ప్రారంభించిందని విమర్శించారు. జగన్ బినామీ సంస్థగా చెప్పిన షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ నుండి టిడిపి ఎన్నికల బాండ్ల రూపంలో 30 కోట్లు తీసుకుందని ఆదానితో చేసుకున్న 49 పైసల ఒప్పందం తప్పని చెప్పిన కూటమి నేడు వివిధ సంస్థలతో ఈనుటికి నాలుగు రూపాయల 60 పైసలు చొప్పున 25 సంవత్సరాల పాటు సాగించే ఒప్పందాన్ని చేస్తుందని అన్నారు. అట్టగోలుగా అక్రమంగా అవినీతి కార్పొరేట్ ఒప్పందాల వలన చార్జీలు భారం పెరుగుతుందని ఒకవైపున బడా కంపెనీలో పాలకులు ఉన్నతాధికారులు కుమ్మక్కయి అని ఆరోపించారు. వివిధ రూపాలలో విద్యుత్తు బారాలు పెంచుతున్నారని విద్యుత్తు సంస్కరణ పేరుతో చౌకన్య నాణ్యమైన నిరంతరమైన విద్యుత్ అని నమ్మించి దగా చేశారు. బడా కంపెనీలకు అనుకూలంగా చేసిన ఈ సంస్కరణలే వారాలకు మూల కారణం ఈ విధానాలు మారాలని ప్రజలపై పెంచిన సర్చార్జీలు తగ్గించాలని ఆదోని స్మార్ట్ మీటర్లు ఆపాలని పెట్టిన మీటర్లని తొలగించి ట్రూ ఆఫ్ ఇంధన సర్దుబాటు చార్జీల విధానాన్ని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు . అదనపు భారాలు తగ్గించి ఇప్పటివరకు వసూలు చేసిన సర్దుబాటు చార్జీలను ప్రజలకు తిరిగి చెల్లించాలని పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఈ స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు స్మాట్ మీటర్లు ఎక్కడ పెడుతున్న వీధి వీధినా పేట పెట్టనా గ్రామ గ్రామాల ప్రజలందరూ కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు ఆగస్టు 5వ తేదీన రాష్ట్రవ్యాప్త గా విద్యుత్ సబ్ స్టేషన్ల ముందు తలపెట్టిన ధర్నాలను జయప్రదం ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి హక్కుల దినోత్సవంగా నిర్వహించాలి.

### - ప్రజా సంఘాల డిమాండ్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9వ తేదీన ఆదివాసి హక్కుల దినోత్సవంగా బుట్టాయిగూడెం మండల కేంద్రంలో జరపాలని గిరిజన సంఘాలు పిలుపునిచ్చారు. ఆదివాసి విద్యాకేంద్రం భవనంలో బుధవారం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ అధ్యక్షతన ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాసంఘాల నేతలు మాట్లాడుతూ ఆగస్టు 9వ తేదీన జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జరపాలని, ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపు ఇచ్చారు. గిరిజన హక్కులు, చట్టాలపై దాడులు పెరిగిపోయాయని, కార్పొరేట్లకు, పెట్టుబడి దార్లకు గిరిజన భూములను, ఖనిజ సంపద దోచిపెట్టే ప్రయత్నాలు రాష్ట్రవ్యాప్తంగా మమ్మురంగా జరుగు తున్నాయని ఆరోపిం చారు. గిరిజన చట్టాలు జోలికొస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలన్నారు. గిరిజన సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలి ఇచ్చే విధంగా ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన జ్యోతి నాయకులు కోరం సత్యనారాయణ. ఆదివాసి పాస్టర్ అసోసియేషన్ నాయకులు ఫిలిప్స్, శేఖర్ బాబు గిరిజన సంఘం నాయకులు నాగేశ్వరావు, భీమరాజు, శ్రీదేవి, కొరస జలపాలు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తం

ప్రజాభూమి, విఆర్.పురం.



ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది, అవసరాన్ని బట్టి సమస్యలుంటే ప్రభుత్వందృష్టికి తీసుకెళ్తామని!జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మహిళా అధ్యక్షురాలు వీరమహిళ బాగుల ప్రమీల రాణి స్పష్టం చేశారు. బుధవారం వడ్డిగూడెం సచివాలయం, వరరామచంద్రాపురం జూనియర్ కళాశాల, జెడ్పీహెచ్, హైస్కూల్, రాజుపేట సచివాలయంలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ లో సిబ్బంది కొరత ఏమైనా ఉందాని, అడిగారు. అవసమైతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి సహాయ సహాకారాలు అందిస్తామన్నారు. మిడ్డే మీల్స్ ఏలా ఉంది సక్రమంగా ఉన్నాయా! లేదాని తెలుసుకున్నారు. సచివాలయంలో సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి వేదిక సచివాలయమని ఎట్టిపరిస్థితుల్లో సమయ పాలన పాటించాలని సూచించారు. సచివాలయం సిబ్బంది నియమనిబంధనలు పాటించాలని, టైంకి విధుల్లో ఉండాలని ఏమైనా తేడా వస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని సూచించారు. జూనియర్ కళాశాల పనితీరు కళాశాల వాతావరణం స్టూడెంట్స్, లెక్చరర్ల మధ్య కమ్యూనికేషన్స్, విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. మంచి ఫలితాలు రావాలని సూచించారు. విద్యతోనే అన్నీ సాధ్యమని వరరామ చంద్రాపురం కళాశాలకు మంచి పేరుతో పాటు మంచి రిజల్ట్ రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాగుల అంజనరావు, సహాయ కార్యదర్శులు కొత్తూరి శేషు, మాచర్ల వేణుబాబు, యూత్ నాయకులు ముంజపు సాయిరాం, పెదపెట్ల పవన్ కళ్యాణ్, మామిళ్ళ వంశీ, మామిళ్ల రేవంత్, పెదపెట్ల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న జరిగే "కోయ్ త్తోర్ పండూం దక్కడ్ -కూనవరం"

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




బుధవారం రేఖపల్లి వద్ద ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ సమావేశం పులి బుజ్జి అధ్యక్షన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని కూనవరం మండలంలో జరిగే కోయ్ తోర్ పండుం దక్కాడ్ కూనవరం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు. ఆదివాసి సమాజం మర్చిపోతున్నటువంటి ఆదివాసి ఆచార సాంప్రదాయాలను నేటితరం ఆదివాసి సమాజానికి తెలియ చేయడం కోసం అని అన్నారు. అదేవిధంగా ఆదివాసి చట్టాలు హక్కుల గురించి కూడా వివరించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం జెండా ఆగస్టు 1 నుండి 8 వరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమలు చేపట్టాలని కోరారు. అనంతరం ఆగస్టు 9న కూనవరంలో జరిగే 4 మండల స్థాయి కార్యక్రమాన్ని ఆదివాసి ప్రజలు ఆదివాసి ఉద్యోగస్తులు ఆదివాసి యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామనీ తెలిపారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు కారం సుందరయ్య, పూసం సత్తిబాబు, గొర్రె రాజు, ఆత్మకూరి కాంతారావు బొప్పెన రాజు, సోయం జోగారావు, పండ వెంకటేష్, కారం ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు అందిపుచ్చుకోవాలి

### ఆధునిక యంత్రాలతో వ్యవసాయం లాభసాటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ లో గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామ కిసాన్ డ్రోన్ సిహెచ్ సి రైతు గ్రూపుకు డ్రోన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు మల్లేపల్లి గ్రామానికి చెందినశ్రీరామ కిసాన్ సిహెచ్ సి రైతు గ్రూపు అందించామని అన్నదాతలనుప్రోత్సహించడానికి రాష్టానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.80 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, మండల అధికారి రెడ్ల శ్రీరామ్ మాట్లాడుతూ గండేపల్లి మండలంలో ఇప్పటికే రెండు డ్రోన్లు అందించామని ఇంకా 3 అందుబాటులోకి వస్తున్నాయని ఆసక్తి గల రైతులు మమ్మల్ని సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ లక్ష్మణరావు, పో తుల మోహనరావు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కాటేపల్లి భద్రరావు, కొల్లు త్రిమూర్తులు, మురళి రాజు, బద్ది సురేష్, శ్రీరామ కిసాన్ లోన్ సిహెచ్ గ్రూప్ కన్వీనర్ డి పార్వతి, కో కన్వీనర్ వి సుహాసిని, గ్రూప్ సభ్యులు డి రత్న భద్రం, కే భద్ర రావు, డి భద్రరావు, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శెట్టి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

ప్రజా భూమి కిర్లంపూడి



కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు బుధవారం కిర్లంపూడి మండలంలోని వేలంక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డి2 నాని పెద్ద బావ శెట్టి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు.వారి కుమారులు ఉమేష్, రాజేష్‌కు మనోధైర్యాన్ని అందిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట నాయకులు దోమాల గంగాధర్,నీలగిరి చిట్టిబాబు,బేతాళ భాస్కరరావు,గండే కాసులు, దోమాల సుబ్బారావు, అడబాల శీను,శెట్టి నాగేశ్వరరావుతో పాటు కుటుంబ సభ్యులు,స్థానికులు ఉన్నారు


## శ్రీ ప్రతిభ విద్యాలయలో ఈగల్ క్లబ్ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం అన్నారు.ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో విద్యార్థినీ విద్యార్థులకు ఎస్సై లక్ష్మీకాంతం ఈగల్ క్లబ్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ఈగల్ క్లబ్ ఆవశ్యకత గురించి వివరిస్తూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.చెడు స్నేహాలకి దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో ఈగల్ క్లబ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఏవో నాగేశ్వరరావు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించిన ఎస్సై ఎస్ లక్ష్మీకాంతంకి అభినందనలు తెలియజేస్తూ,ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భావిపట్ల అవగాహనను పెంపొందించడంలో ఎంతో సహాయపడతాయని అభిప్రాయపడ్డారు.

## జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీని ప్రకటించారు. ఈ అభివృద్ధి కమిటీకి చైర్మన్ గా జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, సభ్యులుగా ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్ర రావు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, కోర్పు సాయి తేజ, జంపన సీతారామచంద్ర వర్మ, చదరం గోవిందరాజులు (చంటిబాబు) కంచుమర్తి రాఘవ, హలో నిన్ ప్రశాంత్ కుమార్ (కన్నబాబు), జనపరెడ్డి సుబ్బారావు (కొత్తపల్లి బాబు) బత్తుల సత్తిబాబు తదితరులు నియమించినట్టు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల ను అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో? జరుగుతాయని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల నుంచి ఈ కమిటీలో సభ్యులను వేయడం జరిగిందని అన్నారు.

## పైడిపాల సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్





ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన మాజీ జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు పైడిపాల సత్యనారాయణగారి సతీమణి నిన్న స్వర్గస్తులైనారు అని తెలిసి ఈరోజు వారి స్వగృహం లో సత్యనారాయణ గారిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. అయన వెంట జనసేన నాయకులు చింత సురేష్, మరిసే రామక్రిష్ణ,మాదారపు వీరబాబు, కురుమళ్ల నాగేశ్వరావు,కాయల మణికంఠ, గంధం శ్రీను,టీడీపీ నాయకులు పైడిపాల సూరిబాబుసర్వసిద్ది లక్ష్మణరావు,ముత్త రాజబాబు,సియ్యదుల పెద్దకాపు,బొమ్మిడి చక్రరావు ఇతరులు పాల్గొన్నారు

## అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించిన జడ్జి




ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం, కాండ్రేగుల స్కూల్ నందు 17.07.2025 తేదీన అస్వస్థత గురియినా విద్యార్థునాలను విచారణ నిమిత్తం చంద్రమౌళిశ్వరి 7వ అదనపు జిల్లా జెడ్జి గారు వచ్చి అస్వస్థత గురి అయినా విద్యార్థులు ను, పేరెంట్స్ తో మాట్లాడి వివరాలు సేకరించు కున్నారు. డాక్టర్ గారితో మాట్లాడి ఆ రోజు అస్వస్థతకారణాలు తెలుసుకొని విద్యార్థులకు, పేరెంట్స్ తగు సూచనలు ఇవ్వడం జరిగినది.. స్వామితో పిల్లలకు ఒక కౌన్సిలింగ్ సెషన్ కండక్ట్ చేయమని తెలిపినారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాలు గ్రామ పెద్దలు, పాల్గున్నారు.

## నేడు రైల్వే జీఎం పర్యటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సౌత్ వెస్టన్ రైల్వే జనరల్ మేనేజర్ ముకుల్ చరణ్ మాథూర్ గురువారం హిందూపురం రైల్వే స్టేషన్ ను పరిశీలన చేస్తున్నట్లు స్థానిక రైల్వే అధికారి సోమప్ప తెలిపారు. ఉదయం 10.30 గంటలకు రైల్వే స్టేషన్ ను జీఎం తనిఖీ చేస్తారని, స్టేషన్ తో పాటు రైల్వే క్వార్టర్స్, రైల్వే పాఠశాల తదితర వాటిని పరిశీలన చేయనున్నట్లు తెలిపారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గం లో కూటమి దండాలు..ఇటుక బట్టీలకు చెరువుల్లో మట్టి తొలకం..

**జాతీయ రహదారి ప్రక్కన లే అవుట్లు లో సైట్ పిల్లింగ్ లు**
**పోలవరం కాల్వ మట్టి అక్రమ రవణా....**
**పట్టించు కొనే నాధుడే లేడా...**
**కాకినాడ జిల్లా ఉన్నంతధికారులు ఏమి చేస్తున్నారు...**
**ఎవరెవరికి ఎంత ముట్టు చెప్పారు..**
**ఇంచార్జి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జరా దుష్టి పెట్టండి. లేదా వై ఎస్ ఆర్ పార్టీ కి పట్టిన గతే పడుతుంది.**





ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం లోని ప్రత్తిపాడు జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా మట్టి లారీలు రవాణా చేస్తున్న అధికారులకి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విచిత్రం. బుధవారం ఈ పరిస్థితి నెలకొన్న ఈ అక్రమంగా మట్టి రవాణా వ్యవహారం జిల్లా స్థాయి నుంచి క్రింద స్థాయి వరకు అధికారులతో పాటు పోలీస్ మైనింగ్ పోలవరం ప్రాజెక్ట్ అధికారులు ఇరిగేషన్ అధికారులు, రాజకీయ నాయకుల హస్తం ఉండటం తో ఈ వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందన సాగుతుంది.టీ. రాయవరం వెళ్లే రోడ్డు పోలవరం ఆనుకుని ఉన్న గట్టును తవ్వేసి సైట్ పిల్లింగ్ చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడ్డాలో లే అవుట్ ఫిల్లింగ్ కొరకు నిబంధనలు విరుద్ధంగా మట్టి లారీలు రవాణా అవుతున్నాయి. పట్టపగలే పోలవరం కాల్వ అక్రమ రవాణా తో దొంగలు దోచేస్తున్నారు. ఈ అక్రమ రవాణా ని అడ్డుకొనే నాథుడే లేదా అని ప్రజలు, ప్రతి పక్ష పార్టీ నాయకులు ప్రశ్నస్తున్నారు. రాష్ట్రము లో రామరాజ్యం ఉందా లేక రావణాసూరుడు రాజ్యం నడుస్తుందో తెలియటం లేదని అసలు అధికార యంత్రంగం ఉందా లేదా అని ఈ వ్యవహారాన్ని పట్టించుకోని అధికారులులేరా అని ప్రజలు ఆరోపిస్తున్నారు.అలాగే ఇటుక బట్టీలకు ఈ దొంగలు అక్రమ రవాణా చేస్తున్నారు.

పగలు రాత్రులు అనే తేడా లేకుండ ఈ దొంగలు సైట్ పిల్లింగులకు భరితెగించి వందలాది లారీలు పై విచ్చలవిడిగా రాంగ్ రూట్ల లో తిరుగుతూ అవసరం అయితే లారీలతో ఆపమని చెప్పేవారి పై గుద్ది చంపెందుకు కూడా వెనుకాడ ని పరిస్థితి. ఈ విషయాలు పట్టించుకునే నాథుడే లేడు. మట్టికి జాతీయ రహదారిపై తిరిగే లారీలకు ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని అధికారులు తెలుపు తున్నారు.ఈ క్రమంలో ప్రమాదాలు సంభవించి ఎవరికైనా ప్రాణ హాని జరిగితే బాధ్యులు ఎవరుఅని ప్రజలు ప్రశ్నస్తున్నారు. వెల్దుర్తి దారి నుంచి తిమ్మాపురం వెళ్లే ప్రయాణికులకు దిన గండమేఉంది. సామాన్య ప్రజలు ఒక లారీలతో మట్టి వేయించుకొంటే ఎన్నో ప్రశ్నలు కొడవలు, పిర్యాదు లు. ఇదే రాంగ్ రూట్ లో తరలిస్తే , పోలీస్ కేసులు, జరిమానాలు. ఈ విధంగా చేయడం ఏమిటి అని ప్రశ్నస్తే ప్రత్తిపాడు ఎమ్మెల్యే గారి తాలూకా అని ఎదురు బెదిరింపులు వస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. లారీ డ్రైవర్ నుంచి పొక్లయిన్ డ్రైవర్ వరకు ఇలాంటి హెచ్చిరికలే. కాకినాడ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంచార్జి గా వ్యవహరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రత్తిపాడు నియోజకవర్గం లో జరుగుతున్న ఈ పోలవరం కాల్వ మట్టి దొంగలు ఎవరో జవాబు చెప్పాలి. లేదా రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం లో పిటీషన్ దాకలు చేసేందుకు కొంతమంది ముందుకు వెళ్లేందుంకు సిద్ధం గా ఉన్నారు. వై ఎస్ ఆర్ పార్టీ నాయకులకు వచ్చిన అప్రతిష్ట యే ప్రస్తుతం ఉన్న కూటమి నాయకులకు ప్రభుత్వం నికి వస్తుంది. ఇప్పటికే ప్రత్తిపాడు ఎమ్మెల్యే పేరు మీద మీద ఇతర జిల్లాల్లో కేసులు నమోదు చేయించే ప్రయత్నం జరుగుతుంది. ప్రభుత్వం మారితే కిర్లంపూడి ప్రత్తిపాడు తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అనుచరులు చేస్తున్న అక్రమ, అన్యాయల పై కేసులు నమోదు చేసే అవకాశం కూడా పొంచి ఉంది. ఇప్పటి కైనా అధికారులు స్పందించి సకాలంలో చర్యలు తీసుకోక పొతే ఐ ఎ ఎస్ అధికారి శ్రీ లక్ష్మి కి పట్టిన గతే పడుతుందని ఈ ప్రాంత , ప్రజలు ప్రయాణికులు విమర్శస్తున్నారు.

## గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్ నిర్మించిన పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్ :పారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక గోకవరం రోడ్డులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆర్థిక సహాయంతో నిర్మించిన ఆర్వో ప్లాంట్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలు మట్టే సత్య ప్రసాద్, మట్టె శ్రీనివాస్, లలిత ఎంటర్ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మట్టి ఆదిశంకర్ హాజరై వాటర్ ప్లాంట్ విద్యార్థినిలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మట్టే శ్రీనివాస్, ఆదిశంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గురుకుల పాఠశాలకు ఆర్వో ప్లాంట్ అడగడం జరిగిందని వెంటనే ఏర్పాటు చేశామని ఇంతమంది పిల్లలు ఇంత ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకుంటున్న మీకు ఉన్నత చదువులకు మీకు అన్ని విధాల సహకరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే మట్టే సోదరులు అడిగిన వెంటనే ఈ గురుకుల పాఠశాలకు మంచినీటి సౌకర్యం కల్పించడ మే కాకుండా బాలికల ఉన్నత చదువులు చదువుకోవడానికి సహకరిస్తామని తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని వీరు జగ్గంపేటలో డిగ్రీ కళాశాలకు ఆర్వో ప్లాంట్ ఇవ్వడం, కృష్ణవరం గ్రామంలో ఈరోజు మరో ప్లాంట్ ప్రజలకు అందించడం జరుగుతుందని, అన్నవరంలో కళ్యాణమండపం ప్రసాదం తయారు చేసే భవనం నిర్మించారని వీరు చేస్తున్న సేవలకు గుర్తించిన ప్రభుత్వం అన్నవరం శాశ్విత బోర్డ్ నెంబర్ గా అవకాశం కూడా కల్పించడానికి సిద్ధమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి, వైస్ ప్రిన్సిపాల్ విజయ క్లారిస్ కుమారి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, తిరుమలరాజు మురళి రాజు, బద్ది సురేష్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు



# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**- కొత్త ఆవిష్కరణలు దిశగా ముందడుగు వేయాలి**
**- జీవనోపాది రుణాలను సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:




స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా చేస్తున్న ప్రయాణంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరముందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. డీఆర్‌డీఏ ద్వారా అమలవుతున్న పథకాల వివరాలతో కూడిన పోస్టర్లను, కరపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఆలోచనలతో వచ్చిన వారిని ప్రోత్సహించి ఆ ఆలోచనలకు ప్రాజెక్టులుగా రూపమిచ్చేందుకు, పారిశ్రామిక యూనిట్లు స్థాపించేందుకు బ్యాంకింగ్ లింకేజీ, శిక్షణ తదితరాల ద్వారా చేయిపట్టి నడిపించేందుకు వీలుగా రోజుకో శాఖ కలెక్టరేట్‌లో ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఔత్సాహికులకు ఆయా శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల వివరాలను కూడా తెలియజేయడం జరుగుతోందన్నారు. వచ్చే ఒకట్రెండు సంవత్సరాల్లో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలనేది లక్ష్యమని, ఇందుకోసం స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దార్శనిక ప్రణాళికల లక్ష్యాల్లో భాగంగా 2026–27 నాటికి రూ. 4.15 లక్షల తలసరి ఆదాయం సాధించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో 2025–26లో స్వయం సహాయక సంఘాలకు దాదాపు రూ. 675 కోట్లు మేర బ్యాంక్ లింకేజీని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని.. అదేవిధంగా స్త్రీనిధి కింద రూ. 133 కోట్లు, ఉన్నతి కింద రూ. 9.70 కోట్లు లక్ష్యంగా ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవనోపాదుల రుణాలను సద్వినియోగం చేసుకొని తమను తమ కుటుంబాలను ఆర్థిక సాధికారత దిశగా నడింపించుకోవాలని.. రుణాల సద్వినియోగంతో స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుద్వారా తమ కాళ్లపై తాము నిలబడటమే కాకుండా మరో పది మందికి ఉపాధి కూడా కల్పించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఆర్‌డీఏ అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఎమ్మెల్యే స్పందించి రాజపూడి హై స్కూలు సమస్యలు పరిష్కరించాలి

### పిడిఎస్‌యు విజృంభణ డిమాండ్.


ప్రజాభూమి జగ్గంపేట




కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో సుమారు 600 పైగా విద్యార్థిని విద్యార్థులు ఉన్న హై స్కూల్లో కనీస సౌకర్యాలు కరువైనాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పిడిఎస్‌యు విజృంభణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ విమర్శించారు. బుధవారం నాడు ఏ ఐ ఎఫ్ టీ యు,ఏపీ రైతు కూలి సంఘం, పిడిఎస్యు సంఘాలు రాజపూడి హై స్కూల్ ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కడితి సతీష్ మాట్లాడుతూ రాజపూడి హై స్కూల్ పై మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కనీస అవసరాలు తీర్చకుండా, పరిశీలించకుండా గాలికి వదిలేస్తున్నారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్న కానీ విద్యారంగ వ్యవస్థలో ఎలాంటి మార్పులు రాలేదని, సమస్యలు సమస్యలుగానే ఉన్నాయని ఆయన తెలిపారు. తక్షణమే జగ్గంపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధి అయిన జ్యోతుల నెహ్రూ గారు స్పందించి రాజపూడి హై స్కూల్ ని సందర్శించి ,పరిశీలించి మంచినీరుకి సంబంధించిన ఫిల్టర్ వాటర్, ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) జిల్లా కోశాధికారి డాన్ శ్రీను, జాన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వైసిపి లీగల్ సెల్ చైర్మెన్ గా టి.వి.గోవిందరావు

ప్రజాభూమి, అమలాపురం



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి లీగల్ సెల్ చైర్మెన్‌గా మండపేట కు చెందిన న్యాయవాది టివి గోవిందరావు ను నియమిస్తూ వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేసారు. రావులపాలెం మండలం ఈతకోట గ్రామానికి చెందిన గోవిందరావు పెరవలి,తణుకు,పెనుగొండలో విద్యాభ్యాసం చేసారు. 2003 నుంచి న్యాయవాద వృత్తిలో ఉన్నారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ సంస్థలైన ఐబిపిఐఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీలకు హైదరాబాద్ లో న్యాయవాదిగా పని చేసారు. భారత ప్రభుత్వం ఆహార పౌర సరఫరాల శాఖ అనుబంధ సంస్థ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ కు తెలంగాణా హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్ గా పని చేస్తున్నారు. ఆలమూరు రామచంద్రపురం రాజమండ్రి,కాకినాడ కోర్టుల్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. మండపేట అసెంబ్లీ వైసిపి లీగల్ సెల్ కన్వీనర్ గా గత ఆరు సంవత్సరాలుగా పని చేసారు. సర్ కూర్మా వెంకట రెడ్డి నాయుడుసామాజిక అభివృద్ధి విషయాలఅధ్యయన సంస్థ(రి) ఫౌండర్ చైర్మెన్ గా వ్యవహరిస్తూ అనేక సామాజిక అంశాలను వెలుగులోకి తీసుకొని వచ్చారు. గోవిందరావు నియామకం పట్ల జిల్లా వైసిపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు.

## మహేష్ పై దాడికి కూటమి నేత కుట్ర చేసిన దోషులను కఠినంగాశిక్షించాలి-బీఎస్పీ డిమాండ్

ప్రజాభూమి అమలాపురం



దోనిపాటి మహేష్ పై కుట్ర పూరితంగా దాడిచేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు భూషి జాన్ మోషే డిమండ్ చేసారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గం పలువురి బాధితులను బుధవారము పరామర్శించారు. ఇటీ వల కొంతమంది దుండగుల చేతిలో గాయపడిన వెలవలపల్లి గ్రామ నివాసి ధోని పాటి మహేష్ కుటుంబాన్ని పరామర్శించి వారికి అట్రాసిటీ కేసు ద్వారా రావలసిన ప్రభుత్వ నిధిని త్వరగా వచ్చేటట్టు చేస్తామని న్యాయం జరిగే వరకూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు దాని విషయమై సంబంధిత అధికారులను కలిసి మాట్లాడడం కూడా జరిగిందని తెలిపారు. అయినవిల్లి లంక గ్రామంలో మరణించిన కామ్రేడ్ మచ్చ నాగయ్య కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూషి జాన్ మోషే ఉపాధ్యక్షులు జుత్తుక సత్యనారాయణ కోశాధికారి కాంద్రేకుల గంగరాజు మాజీ కోశాధికారి శాఖ రాజారావు గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు తాడి రాంబాబు రాజోలు నియోజకవర్గం అధ్యక్షులు ఆకుమర్తి భూషణం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో బోధనేతర పనులు రద్దు చేయాలి: యుటిఎఫ్ డిమాండ్





ప్రజాభూమి,రామచంద్రపురం.

ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనులు రద్దు చేయాలని, లేనిచో పెద్ద ఎత్తున రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన ఉద్యమిస్తామని యుటిఎఫ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పి. సురేంద్ర, ఆడిట్ కమిటి సభ్యులు పాకలపాటి. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఇ. ప్రదీప్ కుమార్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రామచంద్రాపురం రూరల్ శాఖ పక్షాన మండలంలో విస్తృత సభ్యత్వ కేంపైన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో బోధనేతర పనులు, యాజులు, పి-4, విద్యాశక్తి. తదితర కార్యక్రమాలు, పనిదినాల్లో శిక్షణతరగతులు నిర్వహించడం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు 2 నెలల జీతం వెంటనే -చెల్లించాలని, డీఎస్సీ -2003 ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానం అమలు చేయాలని, ఆగస్టు 2న జరిగే ఫ్యాప్టో ధర్నారు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అద్యక్షులు పి.వివిస్ బాపూజీ, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసరావు . బి. లక్ష్మణ్,రావు, ఎం. రామకృష్ణ, సిహెచ్. శ్రీనివాస్, పీ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్లున్నారు .

## ప్రతి బ్యాంకు బ్రాంచ్‌లోనూ క్రెడిట్ డే నిర్వహించాలి

### - కౌలు రైతులకు రుణాల మంజూరును వేగవంతం చేయండి

### - బ్యాంకులు, బ్రాంచ్‌ల వారీగా సీసీఆర్‌సీ పంట రుణాల లక్ష్యాలు

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సీసీఆర్‌సీ కార్డులున్న ప్రతి అన్నదాతకూ సత్వరం పంట రుణాలు మంజూరు చేయాలని.. ఇందుకు ప్రతి బ్యాంకు బ్రాంచ్‌లో క్రెడిట్ డే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బ్యాంకర్లకు సూచించారు.

సీసీఆర్‌సీ కార్డులున్న కౌలు రైతులకు సాగు రుణాల మంజూరుపై కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు 56 వేల సీసీఆర్‌సీ కార్డుల జారీ లక్ష్యం కాగా ఇప్పటికే 42,415 కార్డులు అందించడం జరిగిందని, ఈ నేపథ్యంలో వారికి సత్వరం బ్యాంకులు రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. రుణాలు పొందడం వారి హక్కు అని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని బ్యాంకులు.. బ్రాంచుల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలన్నారు. సీసీఆర్‌సీ రుణాల మంజూరు అనేది బ్యాంకుల పనితీరుకు కీలక ప్రగతి సూచిక అని.. ఇందులో మెరుగైన పనితీరు కనబరిచిన బ్యాంకులు, బ్రాంచులకు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక రంగ వృద్ధికి, రైతులు, కౌలు రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు. చాలా అంశాల్లో ఎన్‌టీఆర్ జిల్లా ముందంజలో ఉంటోందని, సీసీఆర్‌సీ కార్డులపై రుణాల మంజూరులోనూ జిల్లాను ముందు వరుసలో నిలపడంలో బ్యాంకులు భాగస్వాములు కావాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు కూడా కౌలు రైతులు పంట రుణాలు పొందడంలో సహాయసహకారాలు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. తుపాన్లు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వివిధ పంటలకు బీమా పరిహారం పొందేందుకు అందుబాటులో ఉన్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్)ను రైతులు స్వచ్ఛందంగా సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ భూమి కలిగిన యజమానులు, సీసీఆర్‌సీ కార్డులు పొందిన సాగుదారులు పథకాల్లో చేరేందుకు అర్హులని వివరించారు. బ్యాంకుల నుంచి పంట రుణం పొందిన రైతులకు రుణంతో పాటు విజ్ఞప్తి మేరకు బీమా ప్రీమియం కూడా మంజూరు చేయడం జరుగుతుందని.. అదేవిధంగా పంట రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీ), బ్యాంకుల్లో ప్రీమియం చెల్లించి, జాతీయ పంట బీమా పోర్టల్ (ఎన్‌సీఐపీ)లో నమోదు చేసుకొని పథకంలో చేరవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.




## అమలాపురం ముఖద్వారం ఈదరపల్లివద్ద సులభ తరంగా రాకపోకలు: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ముఖద్వారం ఈదరపల్లి వంతెనకు ఇరు వైపులా (ఎగువ దిగువ) సులభ తరంగా రాకపోకలు సాగే విధంగా చర్యలు గై కుంటన్నట్టు కలెక్టర్ మహేష్కుమార్ తెలిపారు. ఈమేరకు పురపాలక సంఘం, అమ లాపురం అర్బన్ డెవలప్మెం ట్ అథారిటీ సమన్వయం తో వాహనాలు పాదచారు లు సులభతరంగా రాక పోకలు సాగించే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సుం దరీకరిం చాలని ఆదేశించారు. బుధవారం పురపాలక రహదారులు భవనాల శాఖ ఏపీ ఈపీడీ సీఎల్ ఇంజనీర్లతో సమా వేశం నిర్వహించి ఇటీవల నూతనంగా నిర్మించిన ఈదరపల్లి వంతెన ఎగువ దిగువ సుందరీకరణ పను ల పురోగతిపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్రోచ్ రోడ్ల నిర్మా ణాన్ని వేగవంతం చేస్తూ వంతెన సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. వంతెనకు ఇరువైపులా అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని ఏపీ ఈపీ డీసీఎల్ సూపరిం టెంట్ ఇంజనీర్ బి రాజే శ్వరిని ఆదేశించారు. రహదారులు భవనాల శాఖ అధికారులు అప్రోచ్ రోడ్డు నిర్మాణ పను లపై పోకస్ పెట్టాలని సూ చించారు. ఈ కార్యక్రమం లో రహదారులు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి రాము, స్థానిక పురపాలక సంఘ కమి షనర్ నిర్మల్ కుమార్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణం పనుల్లో పురోగతి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలి: కలెక్టర్ ప్రశాంతి సూచన

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అందరికీ గృహం" కార్యక్రమం కింద లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ నిర్మాణాల లక్ష్యంలో దిగువ స్థానంలో ఉన్న ఐదు మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఏ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన అదనపు ఆర్థిక సహాయాన్ని గృహ నిర్మాణాల్లో సమర్ధవంతంగా వినియోగించుకోవాలని, పనుల పురోగతిలో స్పష్టమైన మార్పు కనిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని సీతానగరం, నల్లజర్ల, దేవరపల్లి, రాజానగరం, కడియం మండలాల పరిధిలో అదనపు ఆర్థిక సహాయం పొందిన 704 మంది లబ్ధిదారుల్లో కేవలం 150 ఇళ్లు మాత్రమే రూఫ్ లెవెల్ దశను చేరుకున్నాయని తెలియజేస్తూ, ఈ పనితీరు ప్రభుత్వ ఆశయాలకు అను గుణంగా లేదని ఆమె స్పష్టం చేశారు. దిగువ స్థాయి లో ఉన్న మండలాల పనితీరు జిల్లా పురోగతిపై ప్రభావం చూపిస్తున్నట్లు తెలిపారు.స్వంత ఇంటి కలను సాకారం చేయడం ద్వారా ప్రజలకు భద్రతా భావన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం విడుదల చేసిందని, ఆయా మండలాలలో లబ్ధిదారు లతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విధి విధానాలను వివరాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. అందుకున్న నిధులను సమర్ధవంతంగా వినియోగించడంతోపాటు, నిర్మాణ పనుల పురోగతిని వేగవంతం చేయాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారులదేనని చెప్పారు. గృహ నిర్మాణ దశల వారీ పురోగతికి అనుగుణంగా స్టేజ్ కన్వర్షన్ ప్రక్రియ చేపట్టాలని, ఆయా దశల ప్రకారం బిల్లులు సకాలంలో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఇసుక, సిమెంట్ వంటి ముడి సరుకులు మరియు మౌలిక సదుపాయాలు అవసరమైన స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు హౌసింగ్ ఇంచార్జ్ పిడి ఎస్. భాస్కర్ రెడ్డి, సంబంధిత మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య భద్రతకు అంగన్వాడీ సెంటర్లు దోహదం .బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది.

### జగన్నాథగిరిలో అంగన్వాడి సెంటర్ పరిశీలన





ప్రజాభూమి,కాజులూరు.

చిన్నారుల ఆరోగ్య భద్రతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలు దోహదపడుతున్నాయని ఇందుకోసం ప్రతి ఒక్కరు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం అందించేలా చూడాలని కోనసీమ జిల్లా బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి సలాది వీరబాబు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారంబిజెపి కాజులూరు మండల శాఖ ,కాజులూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పిలుపుమేరకు జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలను వీరబాబు సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 110,111,235 సెంటర్లు నందు బాలింతలు, గర్భిణీ స్త్రీలు ఎంతమంది, పిల్లలు సంఖ్య ఎంతమంది, కొత్తగా జాయిన్ అవ్వాలి అంటే ఎలా మొబలేజేషన్ చేస్తున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల నిధులు పిల్లలు పౌష్టికాహారం గురించి పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదగడం గురించి అంగన్వాడీలకు నిధులు కేటాయిస్తున్నారని, ఇవి సక్రమంగా పిల్లలకు అందించే ప్రయత్నం చేస్తే చాలా శక్తివంతంగా తయారవుతారని ఆయాలకు టీచర్లకు ఈసందర్భంగా సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడీలో చేర్చే దిశగా ఆలోచన చేయాలని కోరారు, అంగన్వాడి సంఖ్య 235 లో అంగన్వాడీ టీచర్ పద్మావతి. పిల్లలకు శ్రద్ధగా అర్థమయ్యే రీతిలో, వివిధ కళాకృతులు అట్టలతో కట్ చేసి, డిజైన్స్ చేసి వారి స్వహస్తాలతో పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరిం చడాన్ని ఆయన అభినందించారు, ఇలా ఒక స్ఫూర్తిదాయకంగా మిగతా సెంటర్స్ వారుచేసి అందరికీ ఆదర్శంగా నిలిస్తే, ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఇలా నిర్వహిస్తే మరింతమంది పిల్లలు చేరే అవకాశం ఉందని అన్నారు .జగన్నాథగిరి 235 సెంటర్ సందర్శించి తోటి అంగన్వాడీ టీచర్లు స్ఫూర్తిగా తీసుకుని అందరూ పాటిస్తే బాగుంటదని ఈసందర్భంగా వీరబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## డ్రగ్స్ వాడకంపై అవగాహన ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



పోలీసు శాఖ, తూర్పుగోదావరి జిల్లా, ది రాజమండ్రి కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్, ఈగల్ టీం ఆధ్వర్యంలో బుధవారం రాజమహేంద్రవరం నగరంలో యాంటీబయోటిక్స్, నార్కోటిక్స్ డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ మరియు సదస్సు నిర్వహించబడింది.జాంపేట గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీకి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభ సూచన ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయోటిక్స్ వాడడం వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, అందువల్ల అన్ని వర్గాలు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లాలో ఇప్పటికే రెండు డ్రగ్ డి-అడిక్షన్ కేంద్రాలు పనిచేస్తున్నాయని, డ్రగ్స్‌కు అలవాటు పడిన వారికి ఈ కేంద్రాల్లో కౌన్సిలింగ్ అందిస్తున్నామని తెలిపారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయంపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని, అలాంటి వారిపై పీడీ యాక్టు ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ, వైద్యుల సూచనల మేరకు మాత్రమే మందుల విక్రయాలు జరగేలా చర్యలు తీసుకుంటామని, నిర్బంధిత నిబంధనలు పాటించని మెడికల్ షాపులపై చర్యలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), డీఎస్పీ (సెంట్రల్ జోన్), ఇన్స్పెక్టర్లు, డ్రగ్స్ కంట్రోల్ శాఖ అధికారులు, నగరంలోని మెడికల్ షాపుల యాజమానులు, ది రాజమండ్రి హోల్‌సేల్ డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్, తూర్పుగోదావరి జిల్లా డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. డ్రగ్ వినియోగంపై అవగాహన కల్పించే ప్లకార్డులు ప్రదర్శించబడినాయి.

## వెట్టిచాకిరీని సహించబోము..

### - మానవ అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాం

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఆర్థిక ప్రయోజనాల కోసం మనుషులను అంగడి సరుకుగా మార్చి క్రయవిక్రయాలను జరిపి మానవ అక్రమ రవాణాకు పాల్పడడం, వెట్టిచాకిరి, బానిసత్వం వంటి చర్యలకు పాల్పడే వారిపై గట్టి నిఘా ఉంచి నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

నల్గొండ జిల్లా నేరేడుగుమ్ము మండలంలో విముక్తి కలిగిన వెట్టిచాకిరి కార్మికులను బుధవారం కార్మిక శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొందరు వ్యక్తులు మనుషులను అంగడి సరుకుగా మార్చి ఇతరులను విక్రయిస్తున్నారన్నారు. పనులు కల్పిస్తామని ఆశ చూపి ఇతర ప్రాంతాలకు తరలించి వెట్టి చాకిరీకి పాల్పడుతున్నారన్నారు. ఇటువంటి వాటిని నివారించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా జూల్కె 30వ తేదిన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించి మానవ అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వెట్టిచాకిరీకి పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని మానవ అక్రమ రవాణా వెట్టి చాకిరి వంటి చర్యలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా నేరేడుగుమ్ము మండలంలో వెట్టిచాకిరికి పాల్పడే వారిపై నల్గొండ జిల్లా అధికారులు దాడులు చేసి వెట్టి చాకిరి కార్మికులకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. ఇందులో నాలుగురు వ్యక్తులు తాము విజయవాడ ప్రాంతానికి చెందిన వారమని తెలియజేయడంతో ఎన్‌టీఆర్ జిల్లా కార్మిక శాఖ అధికారులకు అప్పగించారన్నారు. నల్గొండ జిల్లా నేరేడుగుమ్ము మండలంలో విముక్తి కలిగిన వారిలో విజయవాడకు చెందిన దేవరగిరి శీలం వెంకయ్య ఉన్నారని వారి ఆధార్‌కార్డుల ఆధారంతో కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందని, గొల్లప్రోలు వెంకటేశ్వర్లు, బూక్యా వెంకన్నల వద్ద ఆధార్ కార్డులు కూడా లేవని వారిని పూర్తిగా విచారించి వారి స్వస్థలాలకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించామన్నారు. ఇతర ప్రాంతాలలో పనులు కల్పిస్తామని చెప్పి ఏవరైనా ముందుకు వస్తే అటువంటి వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని మోసపూరిత మాటలు నమ్మి వెట్టి చాకిరి ఉచ్చులో చిక్కుకోవద్దని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటి కమీషనర్ సిహెచ్ ఆషారాణి ఉన్నారు.

## శ్రీ సమరసింహా రెడ్డి ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం పార్లపల్లి రోడ్డు అంకాలమ్మ తల్లి దేవస్థానం సమీపంలో నూతనముగా సారెడ్డి గంగాధర్ రెడ్డి ఏర్పాటు చేసిన శ్రీ సమరసింహ రెడ్డి ఫర్టిలైజర్స్ షాప్ ను పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, (బీటెక్ రవి) మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, తుంగభద్ర హైలవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, దేవి రెడ్డి సంజీవరెడ్డి, విశ్వనాథరెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులను అందజేయాలన్నారు. ఏ సీజన్ లోనైన అన్ని రకాల నాణ్యమైన ఎరువులు రైతులకు అందజేయగలిగి వారి మన్ననలు పొందితే వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందుగా దుకాణ యజమాని గంగాధర్ రెడ్డి వారిని దుశ్శాలువాలతో, పులహారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షు డు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి,శివ మోహన్ రెడ్డి, సిద్ధారెడ్డి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మరుగుదొడ్లు లేక అవస్థలు





ప్రజాభూమి పోరుమామిళ్ల :

కలసపాడు మండలం కరణంవారిపల్లి ఎంపీపీఎస్ పాఠశాల మరుగుదొడ్లు లేక విద్యార్థుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో 28మంది పిల్లలు చదువు తున్నారు. ఆడపిల్లలు 8మంది ఉన్నారు, టాయిలెట్స్ కి బయటకు పోవాలంటే పాములు ఉన్నాయి. చుట్టూ పొలాలు ఉండడంతో విద్యార్థులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఇంతకు మునుపు ఇక్కడ తక్కువ మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడికి రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఉత్తమ ఉపాధ్యాయుడు గానుగ పెంట రమణ రెడ్డి రావడం తో విద్యార్థుల సంఖ్య పెరిగింది, భవిష్యత్తు లో విద్యార్థులసంఖ్య పెరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే టాయిలెట్స్ ను తయారు చేపించాలని ప్రజలు కోరుతున్నారు.

## నిమ్మలకుంట తోలుబొమ్మను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి బహుకరించిన తోలుబొమ్మ కళాకారుడు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసంలో బుధవారం నిమ్మలకుంట తోలుబొమ్మను భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మ కళాకారుడు కుల్లాయప్ప బహుకరించారు.శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం మండలం, నిమ్మలకుంట గ్రామంలోని తోలుబొమ్మ కళాకారులైన దలవాయి కులాయప్ప, దలవాయి శివమ్మలకు హస్తకళల విభాగంలో ఇటీవలనే జాతీయ అవార్డులను పొందారు. ఢిల్లీలో జరిగిన హస్తకళల ప్రదర్శనలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకులు.ఈ తోలుబొమ్మ కళాకారులకు జాతీయస్థాయిలో అవార్డులు లభించడం పట్ల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వారిని అభినందించి,శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోకుండా ఇలాంటి కలలను కాపాడుకుం టూ శ్రీకృష్ణ చరిత విశ్వరూప హనుమాన్ వంటి కళాఖండాలను రూపొందించి ఆదర్శంగా నిలిచారు అన్నారు.ఇలాంటి వారిని స్ఫూర్తితో యువత ప్రాచీన కళలను కాపాడుకునే చొరవ తీసుకోవాలని శాసనమండలి సభ్యులు ఆకాంక్షించారు.దేశ స్థా యిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చినందుకు వారిని ఆయన ప్రశంసించారు. అనంతరం శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దలవాయి శివమ్మకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు ఎంపికకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

## ఏసుక్రీస్తు శిలువను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఐకి వినతి పత్రం అందజేసిన కోలా ప్రసాద్

ప్రజాభూమి పులివెందుల(తొండూరు)



మల్లేల ఘాట్ రోడ్ లో ఉన్న ఏసుక్రీస్తు శిలువను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయంగా తెలుసుకున్న దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్, పాస్టర్ల అసోసియేషన్ సంఘం వారు బుధవారం పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ , తొండూరు ఎస్సై ని కలిసి కంప్లైంట్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుప్రభు విగ్రహాన్నిధ్వంసం చేసిన వారిని తొందరగా అరెస్టు చేయాలన్నారు. మతకల్లోలాలు జరిపేందుకు గుర్తుతెలియని వ్యక్తులు ఈ విధంగా చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిని కోరా రు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్,కిషోర్ యేసు రత్నం పాల్గొన్నారు.

## బ్యాంకు లలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి

### - ఎస్సై. తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



బ్యాంకు, ఏటీఎం లలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడుతున్న నేపథ్యంలో వేంపల్లె లోని పలు బ్యాంకు మేనేజర్ లకు పలు సూచనలు జారీ చేసినట్లు ఎస్సై. తిరుపాల్ నాయక్ తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు, డిఎస్పీ మురళి నాయక్, సీఐ నరసింహులు ఆదేశాల మేరకు వేంపల్లి లో వున్న బ్యాంకు మేనేజర్ లతో స్థానిక పోలీస్ స్టేషన్ నందు సమావేశం నిర్వహించారు. జూలై 28వ తేదీన తెల్లవారు జామున సుమారు 2:00 గంటల సమయంలో హిందూపురం, ఎస్బిఐ తూమకుంట బ్రాంచ్ నందు గుర్తు తెలియని దొంగలు బ్యాంకులో చొరబడినట్లు, 11.4 కిలోల బంగారం మరియు రూ. 38 లక్షల నగదు చోరికి గురైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో బ్యాంకు మేనేజర్ లకు బ్యాంకులో మరియు ఏటిఎమ్ సెంటర్స్ నందు చోరీల నివారణ కోసం తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకు, ఏటిఎమ్ సెంటర్స్ ఆవరణలో సీసీ కెమెరాలు పూర్తిగా అమర్చబడి, సక్రమంగా పనిచేస్తుండాలని అన్నారు. అత్యవసర సమయంలో స్పందించే విధంగా అలారం వ్యవస్థ ఉండాలని, బ్యాంకు, ఏటిఎమ్ సెంటర్స్, ప్రాంగణంలో రాత్రి పూట సెక్యూరిటీ గార్డు విధిలో ఉండేలా చూడాలని అన్నారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులను గమనించినపుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై. తిరుపాల్ నాయక్ తెలిపారు.

## ఒంటిమిట్ట బస్టాండ్‌లో అసౌకర్యం..! ద్విచక్ర వాహనాలు బస్ సెంటర్లో, ప్రయాణికులు రోడ్డుపైకి

ప్రజా భూమి ఒంటిమిట్ట:





అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట బస్టాండ్ ప్రధానంగా రాజంపేట, కడప, తిరుపతి, ప్రొద్దుటూరు, కర్నూల్, తదితర ప్రాంతాలకు ప్రయాణించే వారికి కీలక కేంద్రం గా నిలుస్తోంది. కానీ తాజాగా అక్కడ బస్టాండ్ షెల్టర్ ప్రాంగణంలో ద్విచక్ర వాహనాల నిర్ద్వంద్వంగా పార్కింగ్ చేయడం వల్ల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాలు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు, యాత్రికులు వర్షం, ఎండ, వాహన ధ్వని మధ్య సురక్షితంగా నిలబడేందుకు తగిన ఏర్పాట్లు లేక నేరుగా జాతీయ రహదారిపైకి వెళ్లి బస్సులు ఆగేలా చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అంటు న్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలతో ఉన్న కుటుంబాలు మరింత ఇబ్బంది పడుతున్నారు. "బస్టాండ్‌లో బస్సులు ఆగాల్సిన చోటే ఇప్పుడు బైకుల పార్కింగ్ స్థలంలా మారింది వాహన దారులు తమ ద్విచక్ర వాహనాలను నిర్భందంగా నిలు పుతూ, ఇతర ప్రయాణికుల రాకపోకలకు అడ్డంకులు కలిగిస్తున్నారు వ్యాపారులు ఫుట్పాతులపైన ఏదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో పాదచారులకు అవస్థలు తప్పడం లేదు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇది జరుగుతోంది" అని స్థానిక ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని ఎదుర్కొంటూ బస్సు కోసం రోడ్డుపై నిలబడే ప్రయాణికులు ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉందని, అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి బస్ షెల్టర్ లో కాకుండా పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలనీ, బైక్‌లను నిలపకుండా నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు.బస్టాండ్‌లో శాశ్వతంగా వ్యవస్థాపక మార్పులు తీసుకురాకపోతే, భవిష్యత్తులో ప్రయాణికుల భద్రతే ప్రశ్నార్థకం అవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పంచాయతీ, రవాణాశాఖ అధికారులు కలసి ఈ సమస్యపై ఆచరణాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## జెడ్పిటిసి ఉప ఎన్నికకు మహేశ్వర రెడ్డి కుటుంబానికి అన్ని పార్టీలు సహకరించాలి

### - ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి ఆకస్మిక మరణంతో ఖాళీ ఏర్పడ్డ జడ్పీటీసీ స్థానానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఈ ఉప ఎన్నికకు మహేశ్వర్ రెడ్డి కుటుంబానికి అన్ని పార్టీలు సహకరించాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు.బుధవారం వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో వైయస్ అవినాష్ రెడ్డి పులివెందుల స్థానిక జడ్పిటిసి ఉప ఎన్నికకు సంబంధించి విలేకరులతో మాట్లాడుతూ గతంలో వైస్సార్సీపీ పార్టీ తరపున గెలిచిన మాహేశ్వర రెడ్డి ఆకస్మిక మరణంతో ఖాళీ అయిన జడ్పీటీసీ స్థానానికి మహేశ్వర రెడ్డి సతీమణి తుమ్మల ఉమాదేవికి లేదా ఆయన కుమారుడు తుమ్మల హేమంత్ రెడ్డి ఇద్దరిలో ఒకరికి సీటు కేటాయించడం జరుగుతుంది అని తెలిపారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పు డు వారి కుటుంబసభ్యులకు సీటు కేటాయించండం ఆనవాయితీగా వస్తుంది అన్నారు. అందులో భాగంగా మండల నాయకులతో చర్చించి మహేశ్వరరెడ్డి కుటుంబానికే సీటు ఇవ్వాలని ఏక వాక్య తీర్మానము నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు.

## ఒంటిమిట్ట, శ్రీ కోదండ రామస్వామి, దేవుని కడప ఆలయాల్లో విశేష పూజలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆధ్యాత్మికతకు ప్రధాన కేంద్రాలైన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయం మరియు దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఆగస్టు నెలలో పలు విశేష ఉత్సవాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ అధికారులు వెల్లడించారు.ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో:ఆగస్టు 8న ఉదయం 8:00 నుంచి 10:00 గంటల వరకు వరలక్ష్మీ వ్రతం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు.ఆగస్టు 9న, పౌర్ణమి సందర్భంగా ఉదయం 9:30 గంటలకు భక్తుల కోరికల నెరవేరేలా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం జరగనుంది.ఆగస్టు 23 నుండి 26వ తేదీ వరకు వార్షిక పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఈ ఉత్సవాలు ఆలయ పవిత్రత, శుద్ధిని సూచించేవి కావడంతో విశేష ప్రాముఖ్యత కలిగి ఉంటాయి.దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో:ఆగస్టు 8న, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 'సౌభాగ్యం' అనే కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఆగస్టు 9న, శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారికి తిరుమంజనం నిర్వహించనున్నారు.ఆగస్టు18, 19, 20 తేదీలలో, ఆలయంలో బాలాలయం, జీర్ణోద్ధరణ కార్యక్రమాలు జరుగుతాయి. ఇది ఆలయ అభివృద్ధికి కీలకమైన ఘట్టం.ఆగస్టు 24న, పుబ్బ నక్షత్రం సందర్భంగా శ్రీ ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, గ్రామోత్సవం జరుగుతాయి. ఆగస్టు 25న, ఉత్తరా నక్షత్రం సందర్భంగా శ్రీ పద్మావతీ అమ్మవారికి స్నపన తిరుమంజనం, ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది.ఈ పూజలు, ఉత్సవాలు భక్తుల నమ్మకాన్ని పెంచడమే కాక, ఆలయ పునర్వికాసానికి సహకరించే విధంగా ఉంటాయని ఆలయ అధికారులు తెలియజేశారు. భక్తులంతా శాంతి, సౌభాగ్యాలు పొందే విధంగా ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## నిరుద్యోగులకు..నిరుద్యోగ భృతి ఎక్కడ?

### సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎక్కడ అని, సూపర్ సిక్స్ పథకాల అమలు చేయడంలో కూట మి ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికలకు ముందు కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి రాష్ట్ర ప్రజల మోసపోయారని, నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వైకాపా ప్రభుత్వం మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూట మి ప్రభుత్వం ప్రజలకు,మహిళలకు మాయమాట లు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తు న్నాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 14 నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలవైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.కూటమి నాయకులు చెప్పిన మాయమా టలు నమ్మి వెన్నుపోటు ప్రభుత్వాన్ని గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## నాగిన్ భాష కుటుంబాన్ని పరామర్శించిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



తెలుగుదేశం పార్టీ కార్యకర్త, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి, హాజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా సోదరుడు షేక్ నాగిన్ భాష రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న పులివెందుల తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్రవి) ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలు సుకున్నారు. అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలని తెలుగుదేశంపార్టీ తో పాటు తాము కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి అధ్యక్షుడు నల్లగారి భాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఖాసీం వల్లి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నేతల వినతి

### టిడిపి నాయకులు ఎస్ గఫూర్

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శ్రీ సి. రామచంద్రయ్యను మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఎస్. గఫార్ రహిమాన్, ఎస్.సి. సెల్ సభ్యులు యం. పెద్ద సుబ్బయ్య, బి. గోవిందు బుధవారం నాడు కలిశారు. మండలంలోని ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.రెవెన్యూ సదస్సులో రైతులు వినిపించిన సమస్యలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, పి.యం.ఏ.వై ఇండ్ల దరఖాస్తుదారులకు సరిహద్దు పత్రాలు మంజూరు కాలేదని తెలిపారు. ఇంటి స్థలాల కోసం నిరుపేదలు ఎదురుచూస్తున్న పరిస్థితిని పేర్కొన్నారు. కలెక్టర్ గారికి ఇచ్చిన వినతి పత్రంపై స్థానిక అధికారుల స్పందన లేనని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా, రైల్వే కాలనీ సమీపంలోని స్మశానవాటికకు ప్రహరీ గోడ, బోరు, మోటార్ మంజూరు చేయాలంటూ మంత్రిని అభ్యర్థించారు.

## జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పులివెందుల జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బుధవారం కడపలోని జిల్లా పరిషత్ కార్యాలయం లో తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం కడప జిల్లా డీసీసీ అధ్యక్షురా లు ఎస్ డి విజయ జ్యోతి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి సూచనల మేరకు పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల కరతాళ ధ్వనుల మధ్య అట్టహాసంగా నామినేషన్ వేసిన ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఇంచార్జి సింగం.శివమోహన్ రెడ్డి,లింగాల మండలా ధ్యక్షులు శంకర్ రెడ్డి, ఓబులేష్ యాదవ్,తడితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

